# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 26-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 122 | పేజీలు: 4 | వెల: రూ.1/-



కూరగాయల ధరలు మండిపోతున్నాయి 3

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి- ఎస్ ఎఫ్ ఐ 4


# ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

- స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్
- ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ్ నామినేషన్
- నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్

న్యూఢిల్లీ,జూన్25( ( నిజం చెపుతాం న్యూస్ )

దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి సై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి.





మిగతా 2వ పేజీలో..



# ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రూ.693.13 కోట్లు విడుదల చేయండి

**కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు సిఎం రేవంత్ రెడ్డి వినతి**

న్యూఢిల్లీ,జూన్25 ( నిజం చెపుతాం న్యూస్ )

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర మంత్రికి వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలన్నింటిని తాము ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి నడ్డాకు తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగానూ 5,159 బస్తీ దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) సమర్థంగా నిర్వహిస్తున్నామని

మిగతా 2వ పేజీలో..

# ఎమ్మెల్యే సంజయ్ చేరికతో పార్టీలో చిచ్చు

- రాజీనామా చేస్తా..పల్లెల్లో తిరుగుతా
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తిరుబావుటా
- బుజ్జగింపులతో దిగిరాని కాంగ్రెస్ సీనియర్ నేత
- హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతా.. దాపాదాస్ మున్షీ ఫోన్..

జగగిత్యాల,జూన్25( నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై ఇప్పటికే అసహనంతో ఉన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పల్లెలన్నీ తిరుగుతానని వెల్లడించారు. ప్రజల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. అయితే పార్టీ మారే ఆలోచన ఇప్పటివరకు అయితే లేదని పేర్కొన్నారు. అలాగే ఏ పార్టీ నుంచి కూడా ఆహ్వానం లేదన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వచ్చి మాట్లాడారని జీవన్ రెడ్డి తెలిపారు. తనతో కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ దీపదాస్ మున్షీ కూడా మాట్లాడారని పేర్కొన్నారు. బీజేపీ నుంచి ఎవరూ తనను సంప్రదించలేదని స్పష్టం చేశారు. ఏ పార్టీ నుంచి తనకు కాల్స్ రాలేదని తెలిపారు. ఈ స్టేజ్‌లో పార్టీ నుంచి గౌరవం కోరుకున్నా.. కానీ ఈ రోజు తనకు ఆ గౌరవం దక్కలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లు పార్టీ ప్రతి నిర్ణయాన్ని పాటించానని తెలిపారు . నష్టం కలిగినా పార్టీ ఎక్కడ పోటీ చేయాలన్నా చేశానని పేర్కొన్నారు. తన ప్రమేయం లేకుండానే జరగాల్సింది జరిగిందని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని సోమవారం శ్రీధర్ బాబు కలిసి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ ఆయన లొంగలేదు. '200 కోట్ల రూపాయల నిధులు ఇచ్చి కండువా కప్పడం అవసరమా? ఇప్పుడు ప్రభుత్వానికి ఏమైంది? నా సీనియారిటీ, సిన్సియార్టీకి ఇచ్చే విలువ ఇదేనా? కార్యకర్తల కష్టాలు, మనోభావాలు అక్కర్లేదా?' అంటూ మంత్రి శ్రీధర్‌బాబు ఎదుట ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను

మిగతా 2వ పేజీలో..

# డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

**డ్రగ్స్ నిర్మూలకు ప్రభుత్వం కఠిన చర్యలు**

**జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి**

హైదరాబాద్,జూన్25( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం



మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ షెడ్యూల్

**నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్**

న్యూఢిల్లీ,జూన్2 నిజం చెపుతాం న్యూస్ )

ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు.

మిగతా 2వ పేజీలో..

# జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు

- విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి
- ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కెసిఆర్ పిటిషన్
- రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

హైదరాబాద్,జూన్25( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘాటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు



మిగతా 2వ పేజీలో..



# ప్రజల ఆకాంక్షలు సభలో ప్రతిఫలించాలి

- సభా వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలి
- మృదువైన, సరళమైన భాషనే మాట్లాడాలి
- శాఖాపరంగా అవగాహన పెంచుకోవాలి
- పరుషపదజాలంతో మాట్లాడరాదు
- పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసిన డిప్యూటి సిఎం

మిగతా 2వ పేజీలో..

# నీట్ పరీక్షను పూర్తిగా రద్దుచేయాల్సిందే

- మెడికల్ సీట్ల ఎంపిక స్వేచ్ఛ రాష్ట్రాలకే ఉండాలి
- ప్రధాని మోదీకి సీఎం మమతా బెనర్జీ లేఖ

న్యూఢిల్లీ,జూన్25( నిజం చెపుతాం న్యూస్ )

నీట్ పరీక్షను పూర్తిగా రద్దుచేయాలని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కోరారు. ప్రశ్నపత్రం లీకేజీపై సమగ్ర నిష్పాక్షిక దర్యాప్తు జరిపించాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. నీట్‌ను తొలగించి, ఉమ్మడి ప్రవేశ పరీక్ష ద్వారా మెడికల్ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులను ఎంపిక చేసే స్వేచ్ఛను రాష్ట్రాలను అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ప్రధానిని కోరారు. తక్షణమే పాత పద్ధతిని పునరుద్ధరించాలని ప్రధానమంత్రిని కోరారు. భారత్, బంగ్లాదేశ్ మధ్య నీటి పంపకాలకు సంబంధించి ఇరు దేశాల ప్రధా నులు నరేంద్ర మోదీ, షేక్ హసీనా మధ్య జరిగిన చర్చలకు కేంద్రం తనను ఆహ్వానించక పోవడంపై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. పశ్చిమబెంగాల్ ప్రమేయం లేకుండా ఇరు దేశాలు నీటి పంపకాలపై చర్చలు జరపడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేస్తూ మోదీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించకుం డా, అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా చర్చలు, సంప్రదింపులు జరపడం ఆమోదయోగ్యం కాదు' అని మమత పేర్కొన్నారు.

# గిరిజన వసతి గృహానికి . సీసీ రోడ్డు మోక్షం ఎన్నడో??

మిగతా 3వ పేజీలో..

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ షెడ్యూల్

➢ మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం.

తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే



అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

# ప్రజల ఆకాంక్షలు సభలో ప్రతిఫలించాలి

విజయవాడ,జూన్25( నిజం చెపుతాం న్యూస్ )

మనపై ప్రజలు ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్నారు. భారీ మెజార్టీతో, 100శాతం స్ట్రయిక్ రేట్‌తో గెలిపించి అసెంబ్లీకి పంపించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను సభలో ప్రతిఫలింపచేద్దాం‘ అని పార్టీ ఎమ్మెల్యేలకు ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. జనసేన శాసనసభ్యులకు సభా వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై మంగళవారం విజయవాడలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రతీ ఒక్క ఎమ్మెల్యే సభా నియమావళిపై అవగాహన పెంచుకోవాలన్నారు. సభా సంప్రదాయాలు గౌరవిస్తూ నడుచుకోవాలని హితబోధ చేశారు. శాఖాపరమైన అంశాలు, ప్రజా సమస్యలు అధ్యయనం చేసిన తర్వాతే చర్చల్లో పాల్గొనాలని సూచించారు. మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దని, గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. పార్టీ నుంచి గెలిచిన వారిలో ఎక్కువ మంది శాసనసభ వ్యవహారాలకు కొత్తవారే. అందరం సభ నియమావళి, సంప్రదాయాలపై అవగాహన తెచ్చుకోవాలి. నియమావళిని పాటిస్తూ సంప్రదాయాలను గౌరవించాలి. సభలో హుందాగా ఉండాలి. మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందాలి. తొలి వంద రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వశాఖలు, పాలనాపరమైన విధివిధానాలు, పథకాలు, వాటి అమలు తీరు, సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సక్రమంగా చేరుతున్నాయా?లేదా? వంటి విషయాలపై అధ్యయనం చేయాలి. ఆ తర్వాత మీరు చేసే చర్చలు ఎంతో బలంగా ఉంటాయి. విషయాన్ని చెప్పేటప్పుడు భావ తీవ్రత ఉండవచ్చు. భాష సరళంగా, మర్యాదపూర్వకంగా ఉండాలి. అధికారులు, ఉద్యోగులతో మాట్లాడేటప్పుడు, చర్చల్లో పరుష పదజాలం వాడొద్దు. ప్రజలతో గౌరవంగా ఉంటూ వారు తమ బాధలు, సమస్యలు చెబితే జాగ్రత్తగా వినాలని సూచించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమం అయిన తరవాత నియోజకవర్గ స్థాయిలో అభినందన కార్యక్రమాలు చేపట్టండి. మీ గెలుపు కోసం తోడ్పడిన కూటమి నాయకులు, మన పార్టీ నాయకులను అభినందించండి. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పని చేసిన జన సైనికులు, వీర మహిళలను, సభలు, కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పని చేసిన వారిని గుర్తించండి. వారి కోసం ప్రత్యేకంగా కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలి. వారితో గౌరవభావంతో ఉండాలి. మన పార్టీ శ్రేణులను బలోపేతం చేసే బాధ్యత మీపై ఉంది. ఇలాంటి అవగాహన చర్చలు ప్రతి నెల నిర్వహించుకుందాం. జనసేన పక్షాన చేసిన జనవాణి కార్యక్రమం ఎంతో విజయవంతం అయింది. మీరు కూడా నియోజకవర్గ స్థాయిలో ప్రతి నెలా జనవాణి చేపట్టండి‘ అని పవన్ కల్యాణ్ పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామస్థాయిలో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ఎక్కడా రాజీపడొద్దని ఎమ్మెల్యేలకు చెప్పుకొచ్చారు. పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు త్వరలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా పర్యటన ఉంటుందని, అందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## అంబేద్కర్ విదేశీ విద్యా విధానం కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన... పసుమర్తి చైతన్య వనజ

నిజం చెప్పుతా (బాపట్ల) గత ప్రభుత్వంలో తీసివేసిన అంబేద్కర్ విదేశీ విద్యా విధానం కొనసాగించడం ,అలాగే వృద్ధులకు పెన్షన్ల పెంపు కార్యక్రమం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కోటమ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన బాపట్ల మన టిడిపి సభ్యురాలు పసమర్తి చైతన్యవనజ తెలిపారు

# డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

➢ మొదటి పేజి తరువాయి

నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధత లేదు

➢ మొదటి పేజి తరువాయి

కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

## ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

➢ మొదటి పేజి తరువాయి

కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఏ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు.

## ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రూ.693.13 కోట్లు విడుదల చేయండి

➢ మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్‌హెచ్‌ఎం 2023-24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, 024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.138 కోట్లు మంజురు చేయాల్సి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలిక వసతులు, నిర్వహణ కాంపోనెంట్ కింద 2023-2024 సంవత్సరానికి సంబంధించి రావల్సిన రూ.231.40 కోట్లు తక్షణమే రీయింబర్స్ చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే సంజయ్ చేరికతో పార్టీలో చిచ్చు

➢ మొదటి పేజి తరువాయి

పార్టీలో చేర్చుకోవడంపై కినుక వహించిన జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం తన ఇంటికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుపై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.ఈ క్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు రెండుసార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడండి అంటూ జీవన్‌రెడ్డిని కోరినా, 'మాట్లాడను' అంటూ తిరస్కరించినట్టు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ ఫోన్ చేశారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా కోరినట్లు సమాచారం. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ చెప్పినట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో మరోసారి జీవన్ రెడ్డితో ఆయన మాట్లాడారు. రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని లక్ష్మణ్ కోరారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు.

## ఎన్నికల్లో పనిచేసిన వాటికి డబ్బులు చెల్లించండి.. ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ వారి ఆవేదన.

ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున 56 రోజులు పాటు నిర్విరామంగా కష్టపడి ఎన్నికల విజయవంతం కావుటకు మా వంతు కృషి చేయడం జరిగిందని ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ వారు తెలిపారు. అనంతరం వారు ఎన్నికలు మే 13 పూర్తి అయ్యిందని, అంతేకాకుండా జూన్ నాలుగవ తేదీన ఫలితాలు కూడా రావడం జరిగిందని, మరి మేము పని చేసిన డబ్బులు ఇవ్వడానికి అధికారులు నుండి స్పందన రాకపోవడం దారుణమన్నారు. మా విధులను పగలనకా, రాత్రనకా పనిచేయడం జరిగిందని, మా గోడును ఇదివరకే అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం మరింత బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తాసిల్దార్ రమేష్ కు తెలియజేసిన, ఫలితం లేదని, గత కొన్ని రోజులుగా తాసిల్దార్ కార్యాలయమునకు వెళుతున్న వారి జాడ కనపడలేదని మండిపడ్డారు. తాసిల్దార్ కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని బాధను వ్యక్తం చేశారు. కనీసం ఎప్పుడు ఇస్తారు అన్న విషయం కూడా అధికారులు తెలియపరచకపోవడం ఏమనుకోవాలో మాకే అర్థం కాలేదని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధులకు మా టూవీలర్లకు తామే సొంత డబ్బుతో పెట్రోల్ వేసుకొని, విధులను విజయవంతంగా చేయడం జరిగిందని వాపోయారు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు సార్వత్రిక ఎన్నికల్లో తాము పని చేసిన రోజులకు డబ్బులను సత్వరమే చెల్లించాలని వారు తెలిపారు. మరి ఈ సమస్యపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓటర్లు తెలుపుతున్నారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ పై మోడరన్ లో అవగాహన సదస్సు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూన్ 25.. నిజం చెపుతాం న్యూస్

డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులలో చైతన్యం కలిగించుటకు రామచంద్రపురం పట్టణ ఎస్.ఐ. కె. సురేష్ బాబు స్థానిక మోడరన్ జూనియర్ కాలేజీ ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లకు మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి జీవితం చాలా విలువైనదని,విద్యార్థులు భాధ్యతయుతంగా ఉంటూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోనేలా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ కల్చర్ కి దూరంగా ఉండాలని హితవు పలికారు. అనంతరం మోడరన్ అధినేత లయిన్ జి. వి.రావు మాట్లాడుతూ... దేశానికి విలువైన సంపద యువత అని, అటువంటి యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మోడరన్ ఎన్ ఎస్ ఎస్ కో,-ఆర్డినేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణం కు దాతల యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరం.. స్వయంభు వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ.

ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభు వరసిద్ధి వినాయక గుడి పునర్నిర్మాణమునకు దాతల సహాయ సహకారం ఎంతో అవసరమని ఆలయ కమిటీ అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణారెడ్డి, కోశాధికారి పిన్ను సురేష్ బాబు ,ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుడి రెండున్నర సెంట్లు స్థలములో ఉండేదని, స్థల ప్రభావం తక్కువగా ఉన్నందున 10 సెంట్లు అక్కడే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 350 మంది ప్రస్తుతం దాతల సహాయ సహకారంతో గుడి నిర్మాణపరులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికీ ఒక కోటి 60 లక్షల రూపాయలు వివిధ దాతల ద్వారా ఆలయానికి అందడం జరిగిందన్న రు. గుడికి అదనపు స్థలము కొరకు 80 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మూడు కోట్ల రూపాయలతో అత్యంత వైభవంగా భక్తాదులు కోరిక మేరకు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దాతలు మరింత సహాయ సహకారాలు అందిస్తే, ఒక సంవత్సరము లోపు ఆలయాన్ని పూర్తిగా నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో 20 మంది దాతలు రూ.25,116 లు చొప్పున ఆలయానికి చెక్కు/నగదు రూపేనా అందించడం జరిగిందన్నారు. ఈ గుడి నిర్మాణం దాదాపుగా ఒకటిన్నర సంవత్సరం నుంచి జరుగుతోందని వారు తెలిపారు. ఈ గుడికి నిర్మాణ దాతలుగా ధర్మవరం పట్టణవాసులే దాతలుగా వచ్చి, సహాయ సహకారాలు అందించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కావున గుడి నిర్మాణంలో ఇంకను డబ్బు కావాల్సి ఉందని, ఆసక్తి గల దాతలు గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

# కేంద్ర బిజెపి బొగ్గు గనుల వేలం పాటను నిరసిస్తూ 29న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)**




చౌటుప్పల్, జూన్ 25 (నిజంచెపుతాం):

మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లిలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలంపాటలో ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలని చూస్తుందని,దీనిని వెంటనే ఆపాలని జూన్ 29న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన చౌటుప్పల్ మండలం కార్యదర్శివర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూతెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ. సహజంగానే శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గును తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు బొగ్గును తవ్వడానికి అవకాశం కల్పిస్తున్నది.మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం దారుణమని వారు అన్నారు.సింగరేణి ప్రైవేటీకరణ చేయబోమని బూటకపు మాటలు చెప్పి ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వంగా సంస్థలు ప్రైవేటుపరం చేస్తే ఏమి మిగులుతుందని వారు ప్రశ్నించారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలో ఉన్న ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పాలని బిజెపి చూస్తుందని వారన్నారు.ఇందులో భాగంగానే 28,747 కోట్ల విలువైన గనులను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వాలని చూస్తుందని అన్నారు.ఇప్పటికే ఈ పదేళ్ల కాలంలో 200 పైగా గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించారని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్రం భారతీయ జనతా పార్టీ నుండి 8మంది శాసనసభ్యులు,8 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్న దీని మీద నోరు మెదపకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జూన్ 29న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్,బొజ్జ బాలయ్య,రాగిరు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోళ్ల వెంకట్ రెడ్డిని సన్మానించిన బీమిడి ప్రదీప్ జీ



చౌటుప్పల్,జూన్25

ది నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన బోళ్ల వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే రైతులకు సరైన న్యాయం జరుగుతుందని, త్వరలో రైతులకు 2లక్షల రుణమాఫీ కూడా చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో స్వాములవారి లింగోటం దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్,స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ అఫ్ ఇండియా యాదాద్రి జిల్లా కమిటీ ఎన్నిక



ఆలేరు జూన్ 25 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరమ్ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి పరమేశ్వర్ అధ్యక్షతన మంగళవారం నాడు సమావేశమై యాదాద్రి భువనగిరి జిల్లా నూతన సి ఆర్ పి ఎఫ్ ఐ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా మూడవత్ అశోక్ నాయక్,పెంటపాడు బాలరాజు,గుండు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా పులిపలుపుల మహేష్,జాయింట్ సెక్రటరీ మూర్తిగళ్ల శివకృష్ణ,మొరిగాడి సిద్దులు,కోశాధికారిగా మొగిలిపాక బాలకిషన్,జిల్లా లీగల్ అడ్వైజర్ పెంట రమేష్ గార్లను ఎన్నుకోవడం జరిగింది జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గాడిపెల్లి పరమేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని కన్స్యూమర్ల హక్కులను కాపాడడానికి నిజాయితీగా పనిచేస్తామని అవినీతికి పాల్పడే వారిని కన్స్యూమర్ చట్టం ద్వారా అవినీతికి పాల్పడకుండా పనిచేస్తామని అన్నారు.

## చౌటుప్పల్ పురపాలక సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్,జూన్25 (నిజంచెపుతాం):



చౌటుప్పల్ పురపాలక సర్వసభ్య సమావేశం మంగళ వారం మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ పట్టణంలో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అదేవిధంగా అత్యవసరమైన పనులకు సంబంధించి నిధుల కేటాయింపు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇరిగేషన్ ఇంజనీర్ మరియు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన వసతి గృహానికి . సీసీ రోడ్డు మోక్షం ఎన్నడో??

**వర్షం పడితే రోడ్డంతా బురదమయం... అంటున్న విద్యార్థులు.**



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 25 నిజం చెపుతాం

ప్రభుత్వాలు మారుతున్న.. ప్రజా ప్రతినిధులు వస్తూ వెళ్తున్న.. పాలకులు మారుతున్న మా తలరాతలు మాత్రం మారుతలేవని తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం తాసిల్దార్ కార్యాలయం పక్క సందు నుండి వసతి గృహాల వరకు సీసీ రోడ్డు వేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తలపెట్టినప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో, అరకొర నిధులతో పూర్తిస్థాయిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా మారింది. ఈ సీసీ రోడ్డు వెంబడి కరెంటు స్తంభాలకు పూర్తిస్థాయిలో కరెంటు లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళలో ఇబ్బందులకు లోన్ అవుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. తక్షణమే పేద విద్యార్థుల ప్రయోజనాల దృష్ట స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి , పర్యవేక్షణ చేసి, ప్రత్యేక నిధులతో సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులకు కోరుతున్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ ప్రియాంక**



మోతె జూన్ 25 ( నిజం చెపుతాం

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు మంగళ వారం మండల కేంద్రం లోని యం పి డి ఓ కార్యాలయాన్ని సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల తీరు పై సమీక్ష నిర్వహించారు అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు చేసే ప్రతి పనిని నమోదు చేయాలని కోరారు ఎంత పని చేస్తే అంత మొత్తం లో నిధులు మంజూరు చేయాలని పనులు నత్త నడకన సాగుతున్నాయని బాగా వేగవంతం చేయాలని అనుకున్న సమయం లోపు పనులు పూర్తి చేయాలని ఐ కె పి అధికారులను ఆదేశించారు ఇంకా పనులు పూర్తి కానివి ఒక వారం లోపు పూర్తి చేయాలని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో యం పి డి ఓ హారిసింగ్ యం ఇ ఓ కే గోపాల్ రావు ఇరిగేషన్ ఏ ఇ పి లింగయ్య ఏ పి యం వెంకయ్య ఏ పి ఓ నాగేష్ మండల సమైఖ్య అధ్యక్షురాలు డి రమణ తదితరులు పాల్గొన్నారు

## దండోరా రజితోత్సవాలను విజయవంతం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 25 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి వంగాల వెంకన్న మండల అధ్యక్షుడు తడకమళ్ళ వేంకన్న ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలొగొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ రాష్ట్ర కార్యదర్శి పడిదల రవికుమారూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య పాల్గొని దండోరా రజితోత్సవ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది అదేవిధంగా వారు మాట్లాడుతూ 1994 జులై 7 వ తారీఖున ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో మొదలైన దండోరా ఉద్యమం జాతి హక్కుల కొరకు జాతి అణచివేత పై మేమెంతో మాకంత వాటా 59 కులాలకు రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రకారం సమాన పంపిణీపై సాగిన దండోరా ఉద్యమం ఏ బి సి డి వర్గీకరణ అంశంపై మొదలైన ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదులో రవీంద్రభారతిలో జరుపుచున్న దండోరా రజితోత్సవ కార్యక్రమానికి నా జాతి బిడ్డలు మాదిగలు మాదిగల ఉపకులాలు ఊరూరా పెద్ద మొత్తంలో కదలి వచ్చి ఎమ్మార్పీఎస్ రజితోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర కార్యదర్శి దంతాల వేంకటయ్య, రాష్ట్ర నాయకులు ఆకారపు వెంకన్న జిల్లా నాయకులు రాంపకవెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెపు ఉపేందర్ మండలం అధ్యక్షులు చింత సైదులు పడి దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమంలో రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు సూచనలు తీసుకున్న మంత్రి

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



పెన్ పహాడ్ జూన్ 25 నిజం చెపుతాం

మండల కేంద్రం లోని పెన్ పహాడ్ రైతు వేదికలో సూర్యాపేట డివిజన్ స్థాయి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్(25-06-2024) కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసా పథకం విధి నిర్వహణలో తీసుకోవలసిన ప్రామాణికల గురించి వివిధ జిల్లాల రైతుల నుండి సలహాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు అదర్స్, కిరణ్ కుమార్, మరియు మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, సూర్యాపేట ఏవో దినకర్, చివేముల ఏవో ఆశాకుమారి, ఆత్మకూర్ ఏవో దివ్య, క్లస్టర్ ఏ ఈ ఓ లు డి.సంధ్య , గోపి, మనోజ్ కుమార్, సుష్మా స్వరాజ్ ,రేణుక ,సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు ఊరుకొండ రాధాకృష్ణ,రంగినేని లక్ష్మి కాంతరావు, విజయ్ కుమార్,మోహన్ రావు, దేవేందర్, మాధవరావు, వెంకులు, నాగేష్,దుర్గయ్య, మహబూబ్ ఆలీ, సముద్రాల లక్ష్మయ్య , నాగసరి, తదితరులు పాల్గొనడం జరిగింది

## రాత్రిళ్ళు పట్టణ రోడ్లపై ఆకతాయిలను, యువకులను కట్టడి చేయాలి - ఎస్పి




పట్టణ %ూూ% సరిహద్దులు మరియు %ూూ% పరిధిలో నమోద య్యే నేస్వభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా %ూూ% శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ పట్టణ పరిధిలో అక్రమ కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, రాత్రిపూట యువకుల, ఆకతాయిల కదలికలను పూర్తిగా అరికట్టాలని పట్టణ పోలీసులను ఆదేశించారు. గంజాయి వినియోగించే వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చి పట్టణంలో గంజాయిని నిర్మూలించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని, నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు. పట్టణ పరిధిలో %జజుఎ% కెమెరాల ఏర్పాటు పెంచి నేరాలకు అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలను కవర్ చేయాలని అన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా పని చేయాలి, నైపుణ్యంతో కేసుల దర్యాప్తు చేయాలని అన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ పీఎస్, సీసీఎస్ పీఎస్‌లను సందర్శించారు. ఎస్పి గారి వెంట %ఇూ% రవి, పట్టణ %ూ×% లు కుషలవ, లోకేష్, బాలకృష్ణ, మహేందర్, సిబ్బంది ఉన్నారు.

## మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయం



సుధాకర్ పివిసి అధినేత స్వర్గీయ మీలా సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మారుతి విద్యానికేతన్, సుధా బ్యాంకులో మీలా సత్యనారాయణ 5 వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీలా సత్యనారాయణ మానవుడు కాదని మహోన్నతమైన వ్యక్తి అన్నారు. రాజకీయ వేత్తగా, వ్యాపారవేత్తగా మచ్చలేని నాయకుడిగా వెలుగొంధారని తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, ఉపాధ్యాయుడిగా, వ్యాపారవేత్తగా, సామాజికవేత్తగా, ఆయన చేసిన సేవలు మరువలేని వన్నారు. సూర్యాపేటను సుధాకర్ పివిసి ద్వారా దేశవ్యాప్తంగా పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. మారుతి విద్యా నికేతన్, బేబీ మూన్ పాఠశాలలను స్థాపించి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించాడని కొనియాడారు. సుధా బ్యా0క్ స్థాపించి ఎంతోమంది పేదలకు రుణాలు అందించి వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా సుధాకర్ పివిసి అధినేతలు మీలా మహదేవ్ మీలా జయదేవ్ మీలా వాసుదేవ్ సుధా బ్యాంక్ డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్ బోనగిరి భాస్కర్, శంకర్లాల్, శ్రవణ కుమార్, రాచర్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. కూరగాయల ధరలు మండి పోతున్నాయి.

# కూరగాయల ధరలు మండి పోతున్నాయి



మోతె జూన్ 25 ( నిజం చెపుతాం )

ధరలు మండి పోతున్నాయి ,మంగళ వారం రోజు రోజు కు కూరగాయల ఆకు కూరలు. ధరలు ఆకాశాన్ని .తాకే విధంగా ఉన్నాయి నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఏ రోజు కారోజు కూలీ నాలి చేసుకునే పెద మధ్య తరగతి ప్రజలకు .అందుబాటులో కూరగాయల ధరలు లేక పోవడం తో ఏమి కొనే టట్టు లేదు ఏమి తినే టట్టు లేదు అన్న సంధంగా నేడు ప్రతి ఒక్కరికీ మూడు పూటలు తిండికి ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు వర్షాలు సరిగ్గా రాక పోవడం తో పనులు దొరకడం లేదని వారం లో ఒకటి రెండు రోజులు పని దొరికితే చేసిన కష్టం కు డబ్బులు సమయానికి రావడం లేదని ఈ సమయం లో టమాటా కిలో 100 రూపాయలు బీరకాయ లు 100 పచ్చి మిర్చి కిలో 100 బెండ కాయలు కిలో 80 రూపాయలు దొండ కాయ లు 80 రూపాయలు దోసకాయలు కిలో 100 రూపాయలు ఉల్లి గడ్డలు 50 రూపాయలు అమ్మడం తో ఏమి కొనాలి తినాలి అంటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

### కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి...గురిజాల కవిత



రోజు రోజుకు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి చేసిన కష్టం అంత కూరగాయలకు కిరాణం సామన్లకు అవుతుంది అధిక ధరలను తగ్గించాలని అధికారులు స్పందించి మాకు కూరగాయల ధరలు తగ్గించాలని కోరుతున్నారు

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చేనేత పరిశ్రమ

- పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ
- ఆర్థిక ఇబ్బందులలో చేనేత నేత కార్మికులులి
- ప్రభుత్వం సత్వరమే చేనేత సంక్షేమ పథకాలను అమలు పరచాలి
- రైతుల మాదిరిగానే చేనేత కార్మికులు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి



సంస్థాన్నారాయణపురం జూన్25(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం సంక్షోభంలో చేనేత పరిశ్రమ,తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులు,ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికుల సంక్షేమ పథకాలను అమలుపరచాలి అని పద్మశాలి యువజన నాయకులు సింగం కృష్ణ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.రైతుల మాదిరిగానే చేనేత కార్మికులు తీసుకున్న వ్యక్తిగత ముద్ర రుణాలను,మాఫీ చేయవలసిందిగా. అదేవిధంగా చేనేత బీమాను,నూలు సబ్సిడీ క్రింద ఒక చేనేత మగ్గం కలిగిన కార్మికునికి 3మూడు వేల రూపాయలు నేరుగా బ్యాంకులో జమ,చేనేతకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ స్కీం,ఈ యొక్క పథకాలను యధావిధిగా కొనసాగే విధంగా ప్రతిపాదించిన మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఆమోదం తెలిపి త్వరలో అమలు చేయాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని బొడ్రాయికి పూజలు నిర్వహించిన గ్రామ మహిళలు



సంస్థాన్ నారాయణపురం జూన్ 25 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కంకణాలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో శేరిగూడెం గ్రామంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.గ్రామ మహిళలు వర్షాలు పడాలని బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ సరిపెల్లి శైలజ సత్యనారాయణ,ప్రఘ్ను నాయక్,తుమ్మల శ్రీనివాస్ రెడ్డ,కర్తలా బిక్షమయ్య,నర్సింహ,గ్రామ ప్రజలు తదితరులు పాలుగొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి టిపిసిసి ఇవ్వాలి..



రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని దంటికి అశోక్ కుమార్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం జూన్25(నిజం చెపుతాం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి టిపిసిసి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 నలభై ఏళ్లు పార్టీకి కట్టుబడి పని చేసిన కోమటిరెడ్డి బ్రదర్స్ కి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేస్తున్నాడని అలాంటి నాయ కులకు మంచి గౌరవం ఉందని రాష్ట్ర రాజకీయ చరిత్రలో గత ప్రభుత్వాన్ని గద్దె దింపిన ఘనత వారిదన్నారు. రాష్ట్ర నాయకత్వం వారికి మంచి ప్రాధాన్యత గల మంత్రి స్థానం లేదంటే టిపిసిసి కల్పించాలని కోరారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం జూన్25(నిజంచెవుతాం):నంస్థాన్ నారాయణపురం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 2 రెండు లక్షలు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రమణారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకుండా కాలయాపన చేసింది గత ప్రభుత్వం అందించిన రుణమాఫీ డబ్బులు రైతులకు వడ్డీలకే సరిపోయిందని దీనితో రైతులు అప్పు చేయాల్సి వచ్చిందని వాపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాట ప్రకారంగా 2 రెండు లక్షలు ఒకేసారి రుణమాఫీ అమలు చేయడం పట్ల రైతులకు ఎంతో సంతోషంగా ఉన్నారు.కార్యక్రమంలో పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి-ఎస్ ఎఫ్ ఐ




మిర్యాలగూడ టౌన్ జూన్ 25 (నిజం చెపుతాం)

ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ పేద విద్యార్థులకు అందించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న కూడా ఇప్పటికీ పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠ్యపుస్తకాలు గానీ నోట్ పుస్తకాలు గానీ ఇవ్వకపోవడం పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడం అన్నారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో సరిపడా మౌలిక వసతులు వాటర్ సౌకర్యం బాత్రూం ప్లే గ్రౌండ్స్ అందించకపోవడం బాధాకరమన్నారు విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలో విచ్చలవిడిగా ఫీజుల వసూలు అరికట్టడంలో విఫలమైతున్నారన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అదే ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న సిపాయి అఫ్రోజ్ సాయి తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## పీర్ల కొట్టం స్థలంలో అక్రమ కట్టడాలను తొలగించాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లకు ఫిర్యాదు అందజేత



చౌటుప్పల్,జూన్25 (నిజంచెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న పీర్ల కొట్టం ముజావర్ ఎండి బాబా ఆధ్వర్యంలో పీర్ల కొట్టం భూమిని పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏండీ బాబా మాట్లాడుతూ మలిగే గంగయ్య మలిగే ఎల్లమ్మ అను వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకొని పీర్ల కొట్టం భూమిలో ఇల్లు కట్టుకున్నారు. మరియు రెండు నల్లాలు,అరుగులు, పశువుల పాకలను ఏర్పటు చేసుకున్నారు. సలేహా,ఫాతిమా అనే వ్యక్తులు కూడా అరుగులు,మెట్లు నల్లాలు పీర్ల కొట్టం స్థలంలో ఆక్రమంగా నిర్మించుకున్నారు. పీర్ల కొట్టమునకు సంబంధించిన భూమిని పూర్తిగా ఆక్రమించకపోవడం జరిగిందని, ఇదేమిటని ప్రశ్నిస్తే కబ్జా చేసిన భూమి నుండి సగ భాగం భూమిని ఇస్తానని అంటున్నారు.ఈ విషయాన్ని 2012లో గ్రామపంచాయతీ పాలకవర్గం ఉన్న సమయంలో మేము విన్నవించగా అప్పటి అధికారులు వచ్చి అడుగగా ఇట్టి కట్టడాలను మేము 6నెలల లోపు తొలగిస్తామని వారికి తెలిపారు.కానీ ఇప్పటివరకు కూడా అక్రమ కట్టడాలు తొలగించలేదు.ఇట్టి అక్రమ కట్టడాల వలన గ్రామ ప్రజలకు పండుగ సమయంలో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కావున ఈ విషయంపై అధికారులు పీర్ల కొట్టం వద్దకు వచ్చి పరిశీలించి ఆక్రమంగా ఆక్రమించుకున్న కట్టడాలను తీసివేసి పీర్ల కొట్టానికి చెందిన భూమిని పరిరక్షించాలని మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్లకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతకింది అంజయ్య,ఎం. శంకరయ్య,ఎం. కిష్టయ్య,పల్చం సత్యం,పల్చం శ్రీను, ఎండి షౌకత్,ఎస్.కె జాను,శ్రావణ్,ఎండి అబ్బాస్,ఎండి గౌస్, ఎండి రహీం,ఎండి హర్షద్,అజయ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మసనం శ్రీను

చౌటుప్పల్,జూన్25 (నిజంచెపుతాం):



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10 మరియు11వ వార్డు చెందిన మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ చైర్మన్ మసనం శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ప్రమాణస్వీకారం శ్రీకారం కార్యక్రమంలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం ఏఐసీసీ రాష్ట్ర నాయకులు మరియు జాతీయ నాయకులు అజయ్ కుమార్,మహేందర్ జోషి,రోహిత్ చౌదరి, హరిహర వేణుగోపాల్ ను కలిసి వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ చదివే ప్రతి బీసీ విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి




మిర్యాలగూడ టౌన్ జూన్ 25 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడలో ముఖ్యమంత్రి కార్యాలయానికి ఉత్తరాల పంపిణీ కార్యక్రమం చేపట్టిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని కోరుతూ మిర్యాలగూడలో ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్టు ద్వారా ఉత్తరాలు పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గతంలో ఇంజనీరింగ్ విద్య ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఉండాలని ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకొని ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత బీసీ విద్యార్థుల కు ఇంజనీరింగ్ విద్య అందనీ ద్రాక్షాలా మారింది 10,000 లోపు ర్యాంకు నిబంధన పెట్టి చాలామంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ చదివే అవకాశం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం వలన ఎంతోమంది పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది కాబట్టి నేటి ప్రభుత్వమైన బీసీ విద్యార్థుల పట్ల ప్రేమ చూపించి ఇంజనీరింగ్ చదివే ప్రతి పేద విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వం భరించేలా చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం ఈ కార్యక్రమం... బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్లపూడి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ, బీసీ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి మహేశ్వరపు నరేష్, బీసీ యువజన సంఘం నాయకులు పట్టణ నాయకులు హరి, నవీన్, కిరణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి

- పేద విద్యార్థులకు 25% ఫీజులు వసూలు చేయాలి-
- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్



చౌటుప్పల్,జూన్25 (నిజంచెబుతాం):

భారతీయ జనతా యువమోర్చా చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు యజమానులను కలిసి విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని,పేద విద్యార్థులకు 25% ఫీజులు తీసుకోవాలని ప్రభుత్వం పరంగా ఉండవలసిన పర్మిషన్లు తీసుకోని స్కూల్లో బుక్స్ అమ్మకూడదని,ఫీజు నియంత్ర మండలి ఏర్పాటు చేయాలని స్కూల్ వెయిటింగ్ హాల్లో మరియు నోటీస్ బోర్డ్ లో ఫీజుల పట్టిక ఉంచాలని వినతి మంగళవారం పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి వినయ్ రెడ్డి,అంతటి నరేష్,మండల ఉపాధ్యక్షులు పందుల శరత్ గౌడ్, వినయ్ రెడ్డి,శ్రవణ్, సాయి,సంతోష్, మంజునాథ రెడ్డి, పవన్,దూసర్,శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డా:శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పైలాన్ పార్కులో మొక్కలు నాటిన బిజెపి నేతలు

చౌటుప్పల్,జూన్25 (నిజంచెపుతాం):



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పైలాన్ పార్క్ లో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నేతలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,దాసోజు బిక్షమాచారి, మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,అలే చిరంజీవి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వనం ధనంజయ,జిల్లా యువ మోర్చాప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్,మండల యువమోర్చా అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్,కడవేరు పాండు,లగోని పాండు,ఏ.నరేష్ చింతపల్లి వినయ్ రెడ్డి,గోషిక నరహరి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్నా అందని గృహ జ్యోతి పథకం

### పట్టించుకోని సంబంధిత అధికారులు.

తిరుమలగిరి ( సాగర్ )జూన్ 25 (నిజం చెప్తాం న్యూస్)

దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వలేదన్నట్లు అన్న చందంగా వ్యవస్థ తయారయింది నల్లగొండ జిల్లాలో ని తిరుమలగిరి మండలం గ్రామపంచాయతీలలో గృహ జ్యోతి పథకం అందట్లేదు అర్హత ఉన్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ దరఖాస్తుల్లో పొరపాట్లను చూపుతూ అధికారులు వేలాది మందిని గృహజ్యోతికి అనర్హులను చేశారు ఉచిత విద్యుత్ కోసం 2.80లక్షల దరఖాస్తులు చేయగా పొరపాట్లతో 2.07 లక్షల మందికి వర్తింప చేస్తున్నారు మొదట రేషన్ ఆధార్ ప్రజా పాలన రసీదు ఆధారంగా దరఖాస్తు చేసుకున్నారు. కానీ అధికారుల అలసత్వం కారణంగా పేద మధ్యతరగతి ప్రజలు అర్హత ఉన్న గృహ జ్యోతి పథకం అందడం లేదు ఇప్పటికైనా అధికారులు గమనించి అర్హత ఉన్న బీద పేద మధ్యతరగతి కుటుంబంకులకు గృహ జ్యోతి పథకాన్ని వర్తించే విధంగా చేయాలని స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జగన్నన్న కాలనికి దారి చూపించండి అంటు ఎమ్మెల్యేకు వినతి...



పోదూరు 25,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం పోదూరు లోని చంద్రరాజు చెరువు జగనన్న కాలనీలో నడకదారి మూసి వేయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం 176 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని సుమారు 80 మంది వెళ్లి నిర్మాణం చేసుకున్నారని లబ్ధిదారులు ఆవేదన చెందారు.ఈ ప్రాంతానికి రోడ్లు, మంచినీరు సదుపాయం కల్పించాలని కోరారు. కాలినడక మార్గం కంచ వేయడంతో మూడు కిలోమీటర్ల చుట్టూ తిరిగి నీళ్లు తీసుకురావడానికి పాఠశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో స్థానిక తహసిల్దార్ ను కలవాలని ఉన్నతాధికారులు తెలపడంతో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కలిసి వారి సమస్యలను వివరించారు. %ూఞఖఅఱ% స్పందించి తక్షణమే తాసిల్దార్ కు ఫోన్ చేసి కాలినడక మార్గాన్ని పునరుద్ధరణ కు కంచె తొలగించాలని ఆదేశించారు. దీంతో కాలనీవాసులు పితాని సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## లేవ లేని వృద్దున్ని ఆదుకోండి..

- **కుటుంబానికి సమాచారం అందించినా... స్పందించలేదు.**
- **నేడు మానవతా విలువలు పట్టించుకోని సమాజం.**



ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో దాదాపు 85 సంవత్సరాలు వయస్సు కలిగిన గంగయ్య అనే రుద్రుడు లేవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. వివరాలకు వెళితే కడప జిల్లా పులివెందులకు చెందిన గంగయ్య గత కొన్ని సంవత్సరాల కిందట కుటుంబాల కలహాల వల్ల ధర్మవరమునకు వచ్చాడు. అప్పటినుంచి తాసిల్దార్ కార్యాలయం బయట ఉన్న ఓ చిన్ని టీ కొట్టులో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. తదుపరి గంగయ్య గత కొన్ని రోజులుగా పూర్తి అనారోగ్యంతో లేవలేని పరిస్థితిలో ఉండిపోయాడు. టీ కొట్టు నడుపుతున్న ప్రకాష్ అతనిని తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో కొంతమంది వ్యక్తుల సహాయంతో అక్కడ పెట్టించాడు. కానీ తాసిల్దార్ కార్యాలయం వచ్చు ప్రజలకు ఈ దృశ్యం చూసి అయ్యో అని తెలుపుతున్నారు. అంతేకాకుండా అతని మలమూత్రాలు కూడా అక్కడే చేసుకోవడంతో దుర్వాసన కూడా వెదజల్లుతుంది. ఈ సమాచారాన్ని పులివెందులలో గల కుటుంబ సభ్యులకు తెలిపిన ఫలితం లేకపోవడంతో, గంగయ్య ప్రాణం పోయేలా ఉందని, స్థానికులు తెలుపుతున్నారు. ఈ సమాచారాన్ని వన్ టౌన్ పోలీసులు కూడా స్థానికులు తెలిపారు. ఈ వృద్ధుని ఈ స్థితికి తెచ్చిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని, గంగయ్య ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. మానవతా విలువలు పడిపోయేలా సమాజంలో ఆగుపడడం దురదృష్టకరం, బాధాకరమని పలువురు తెలుపుతున్నారు.

## మెయిన్ బజార్ జట్కా స్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్త శుభ్రం చేసిన మున్సిపల్ కార్మికులు




ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) పట్టణంలో అతి ముఖ్యమైన మెయిన్ బజార్లో జట్కా స్టాండ్ వద్ద పేరుకుపోయిన చెత్తను ఎట్టకేలకు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు పూర్తి దశలో తొలగించడం జరిగింది. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు విన్నవించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలో ఉన్న సత్య కుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ వెంటనే శుభ్రం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులను జారీ చేశారు. తదుపరి కమిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్, మేస్త్రి, పారిశుద్ధ్య కార్మికులు మెయిన్ బజార్ జట్కా స్టాండ్ సమీపంలోని చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి ఆ ప్రాంతమంతా బ్లీచింగ్ పౌడర్ ను వేశారు. గత కొన్ని నెలలుగా అక్కడ చెత్తాచెదారము దుర్వాసన ఉండడంతో పందులు అధిక సంఖ్యలో అక్కడే ఉండేటివి అని కాలనీవాసులు తెలుపుతున్నారు. మొత్తం మీద తమ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి జోక్యం చేసుకొని శుభ్రం చేయడం పట్ల పట్టణ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## తప్పిపోయిన తల్లిని కుటుంబ సభ్యులకు అందించిన ధర్మవరం ఆర్పిఎఫ్ రైల్వే పోలీస్ లు.




ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) అన్నమయ్య జిల్లా తాటి గుంటపాల్యానికి సంబంధించిన 60 సంవత్సరాల రెడ్డమ్మ నాలుగు సంవత్సరాల క్రిందట రైలులో తప్పిపోయింది. ఈ విషయాన్ని కుమారుడు గురు శేఖర్ ఈనెల 24వ తేదీన ధర్మవరం పోస్టులో ఆపరేషన్ డిగ్నిటీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే ఆర్పిఎఫ్ఐ బోయ కుమార్ మాట్లాడుతూ ఇదే రోజు ఆర్పీఎఫ్ పోలీసులు ఈ కేసును చేదించడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడం జరిగింది అని, రైలు నెంబర్ జీరో 07656 తిరుపతి- గుంతకల్ ప్యాసింజర్ లో ఆర్ఎంసి నెంబర్ 2024062405917 గా నివేదించబడింది అని తెలిపారు. కుమారుడు గురు శేఖర్ ఆ ప్యాసింజర్ రైలులో తన తల్లి తప్పిపోయింది విషయాన్ని తెలుపుతూ, రైల్లో ఉన్నట్టు తెలపడం జరిగిందని, సమాచారం అందుకున్న వెంటనే ఏఎస్ఐపిఎఫ్ వెంకటరావు తన సిబ్బందితో కలిసి ధర్మవరం రైల్వే స్టేషన్ వద్ద రైలు వచ్చే సమయానికి రావడం జరిగిందన్నారు. తదుపరి ఆ రైలు నుండి ఆ మహిళను రక్షించి కుమారుడు గురు శేఖర్ కు సమాచారాన్ని అందించడం జరిగింది అని తెలిపారు.మహిళను రెడ్డమ్మ గా గుర్తించి 24వ తేదీ రైల్వే కాలమాన ప్రకారం 18 గంటలకు ధర్మవరం పోలీస్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు. గురు శేఖర్ తెలిపిన మేరకు తన తల్లి నాలుగు సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫోటో ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఆ ఫోటోను ఆధారంగా చేసుకుని రెడ్డమ్మను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నాలుగు సంవత్సరాలు తర్వాత తన తల్లి రెడ్డమ్మ కనబడడంతో ఆనందము ఉపశమనముతో పొంగిపోయారు. తన తల్లిని రక్షించడంలో ధర్మవరం ఆర్ పి ఎఫ్ అధికార, సిబ్బంది బృందం చేసిన కృషిని వారు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక తల్లిని కుమారుని చెంత చేర్చుటలో ధర్మవరం ఆర్పిఎఫ్ పోలీసులు సమర్థవంతమైన ప్రతిస్పందన అంకితభావం ప్రభావానికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఇప్పటికే పలు కేసులు మానవతా దృక్పథంతో రైల్వే చట్టం ప్రకారం ఎన్నో మంచి పనులు చేస్తూ ప్రయాణికుల వద్ద ధర్మవరం ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం జరిగింది. ఒక తల్లిని కుమారుని చెంతకు చేర్చడంలో రైల్వే పోలీసులు చేసిన కృషిని పట్టణ ప్రజలు, రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు

- **పుస్తకాలు ధరలు వేలకు వేలు పెంచుతున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం**
- **ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.**




ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పుస్తకాలు అమ్మడం నేరం.విద్యాహక్కు చట్ట ప్రకారం పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో కుమ్మకై ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.పట్టణంలో స్కూల్ యాజమాన్యం స్కూల్ పేరిట ఒక అద్దెకు తీసుకుని పుస్తకాలు అమ్ముతోంది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయగా డిప్యూటీ డిఇఒ కార్యాలయ అధికారి వెళ్లి పుస్తకాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన పుస్తకాలను యాజమాన్యం మళ్లీ అమ్మడంతో తెలుసుకున్న విద్యార్థి సంఘాల సభ్యులు పుస్తకాల అమ్మకాలనుపుస్తకాలు అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు ఏమి సంబంధం లేనట్లు వ్యవహరించారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాల దోపిడీని, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు తీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించిన పట్టించుకున్న పాపాన విద్యాశాఖ అధికారులు లేరు. ప్రైవేట్ విద్యాసంస్థలు


బరువులు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని యూనిసెఫ్తో బాటు వివిధ సంస్థల సర్వేలు చెబుతున్నాయి. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది. క్లాస్, ఫెయిర్ వర్క్ కోసం ప్రత్యేకంగా వేరువేరు నోట్ బుక్కులు ప్రతిరోజూ తెప్పిస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోట్బుక్కులను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, ర్యాక్లను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. కానీ ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ ఏర్పాట్లు లేవు.కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్ను, మోకాళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది.పుస్తకాల ధరలు వేళల్లో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పుస్తకాలు ధరలు వేళలు పలుకుతున్నాయి. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు పుస్తకాలకు 6 నుంచి 7000వేల రూపాయలు వసూలు చేస్తున్నారు . ఈ పుస్తకాలకు ఎటువంటి బిల్లులు కూడా ఇవ్వడం లేదు. ఏమని అడిగితే అంతే దీనికి బిల్లలు బిల్లులు ఇవ్వమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఇచ్చే మామూలతో సరిపెట్టుకుంటూ వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు నెత్తిన నోరు పెట్టుకుని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి కూడా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదంగా ఉందని చెప్పవచ్చు.ధర్మవరంలో 65 ప్రైవేట్ పాఠశాలల్లో ఇదే తంతు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘం ఒక వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ భర్త ప్రైవేట్ పాఠశాలల సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు . ఆయన యొక్క సహాయ సహకారాలతో ధర్మవరంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం రెచ్చిపోతున్నారు. ఆయన చెప్పిందే వేదం ఆయన చేసేది చట్టం అన్న రీతిగా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయి . ప్రభుత్వం మారినప్పటికి కూడా ఆయన కనీసంలోనే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పనిచేయడం చాలా దారుణంగా ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . గత ప్రభుత్వ ఆయాంలో ఇతను కౌన్సిలర్ భర్త కావడంతో ఏ అధికారి ఏమి చెప్పినా బేకాతరు చేయడం ఆయన యొక్క విధి, ఆయనకు వంత పాడడం విద్యాశాఖ అధికారుల వంతు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా ఆయన కన్ను సన్నల్లోనే ఫీజులు పుస్తకాల ధరలు కూడా పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను నానావస్థలకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోండి. ఇప్పటికైనా ధర్మవరంలో 65 ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలు, ధనాజనే దయంగా పనిచేస్తున్న పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏ క్లాస్ కి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారనేది కూడా పాఠశాల యాజమాన్యం బోర్డులను ఏర్పాటు చేయాలనికోరుతున్నారు. ఇప్పటికే గత ఐదు సంవత్సరాలుగా సామాన్య పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా చితికి పోవడంతో పిల్లల ఫీజులు కట్టలేక సరైన విద్యను అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ను విద్యాశాఖ అధికారులు గుర్తించాలని కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్



ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) పట్టణంలోని ప్రజలందరూ కూడా సీజనల్ వ్యాధుల పట్ల తప్పక అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యమును పదిలం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేస్తూ ప్రస్తుతం జిల్లాలో డయేరియా అనే వ్యాధి రావడం జరుగుతోందని, డయేరియా అనగా వాంతులు, బేదులు అధికంగా కావడం అని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇంటిని కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. బయట పెట్టే తొట్టిలో నీరు నిల్వ ఉండరాదని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనే తెలిపారు. తాగునీటిని వేడి చేసి, చల్లార్చి ,తాగాలని తెలిపారు. బయట ఫాస్ట్ ఫుడ్ను తినే అలవాటును చాలా తగ్గించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని, లేనియెడల అనారోగ్యం చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే భుజించడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంతవరకు ఇంటిలోని ఆహారాన్ని మాత్రమే తినేలా అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలు తాయని, ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల యొక్క సలహా సూచనలు తప్పక అమలు చేయాలని తెలిపారు. దోమల నివారణ పై దోమతెరలు వాడుట, వేపాకు పొగను వేసుకొనుట లాంటివి చేసినప్పుడు అనారోగ్యాలు దరిదాపున చేరవు అని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలలో డయేరియా కేసులు ఉండడం జరుగుతోందని, సంబంధిత వైద్యులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఇప్పటికే తాము పట్టణంలోని పలు వార్డులలో పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టిని సాధించడం జరిగిందని తెలిపారు. ఏ వార్డులోనైనా సరే చెత్తాచెదారం ఉన్న యెడల పురపాలక కార్యాలయమునకు సమాచారాన్ని అందించిన, తక్షణమే చర్యలు తీసుకోబడునని తెలిపారు. బేదులు, వాంతుల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని ఆపుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓ ఆర్ ఎస్ ను తప్పక సేవించాలని జింక్ కార్నర్ తో ఇప్పుడు నీళ్ల విరోచనాలు మటుమాయం అవుతాయని తెలిపారు. విరోచనాలు మొదలైన వెంటనే ఓఆర్ఎస్ ను సాగించాలని తెలిపారు. కుటుంబంలోని చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన శ్రద్ధను తప్పక కనబరచాలని తెలిపారు. కావున పట్టణంలోని 40 వార్డుల ప్రజలు అనారోగ్యం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రులలోనూ విరి వెంటనే వైద్య చికిత్సలు పొందాలని వారు సూచించారు.

## జూలై 7న నిర్వహించే మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయండి.. ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ నాయకులు.




ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) జూలై 7న వరంగల్లో నిర్వహించే మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రద చేయాలని ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బుదేప్ప, తాడిమర్రి రామాంజనేయులు గజ్జల రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పల్లె పాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆత్మ గౌరవ కవాతులోని పలు విషయాలను తెలియజేశారు. వందలాదిమందిగా ఈ కవాతులో పాల్గొని విజయవంతం చేసేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి రామాంజనేయులు, చిల్లవారిపల్లి శివయ్య, మల్లేనిపల్లివీర రామకృష్ణ, పూజారి పెద్దన్న, సుధాకర్, భావన, నాగేపల్లి బాబు నాగేంద్ర ,గుడ్ సెట్ కొట్టాల రమేష్, గుడ్ సెట్ సాకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్కు రైతుల కృతజ్ఞతలు.



ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) ఎన్నో ఏళు ్లగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ సమస్యను వరిష్కరించినందుకు మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ కు రైతులు కృతజ్ఞతలను తెలియజేశారు. ధర్మవరం రూరల్ లోని దర్శనమల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు కోసం గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఇచ్చినప్పటికీ దానికి సంబంధించిన విద్యుత్తు లైను అమర్చకపోవడం వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఈ విషయంపై గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు చుట్టూ ఎన్నోసార్లు రైతులు కాళ్ళరిగేలా తిరిగారు. ఆలోగా ఎన్నికలు అయిపోయి కొత్త ప్రభుత్వము వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో వారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రివర్యులు విద్యుత్ శాఖ సీఎండితో మాట్లాడి ఆ రైతుల సమస్యను వారం లోగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. తమ సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన మంత్రి సత్య కుమార్ రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫిట్స్ తో విద్యార్థిని మృతి...



పోదూరు జూన్ 25,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం కల్నల్ డి ఎస్ రాజు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్ధిని ఫిట్స్ తో బాధపడుతూ అపస్మారక స్థితిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రమైన పోదూరు కల్నల్ డీఎస్ రాజు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగుచూసింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.జనర్ధన్ రాజు విద్యార్ధిని బంధువులు తెలిపిన కథనం ప్రకారం స్థానిక పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న చెల్లబోయిన అనుషాగోపికా నందిని (14) యాధావిధిగా సోమవారం పాఠశాలకు వచ్చింది. మధ్యాహ్న భోజన విరామంలో భోజనం చేసి మూడో గంట మ్రోగడంతో తరగతి గదికి వెళ్తుండగా ఫిట్స్ రావడంతో నందిని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.తోడి విద్యార్థినులు ఉపాధ్యాయులకు తెలియజేయడంతో ఆఫీసు గదిలో సపర్యలు చేస్తూ విద్యార్థిని తాతయ్యకు కండిబోయిన భాస్కరరావుకు సమాచారమిచ్చారు. తాతయ్య సహాయంతో ఆటోలో స్థానిక పీహెచ్సీకి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించగా వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. శ్రీనివాసరావు, లక్ష్మీలకు ఇద్దరు కుమారైలు పెద్ద కుమారై కుసుమ పావని తనూజ ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ కుమారై నందిని మూడేళ్ల కిత్రం తండ్రి శ్రీనివాసరావు కొవిడ్ తో మృతి చెందారు.భర్త మరణంతో లక్ష్మి మెట్టినిల్లు వేడంగి నుంచి పుట్టినిల్లు పోడూరు పిల్లలతో వచ్చింది. జీవనోపాధి నిమిత్తం పిల్లల్ని తల్లిదండ్రులకు అప్పగించి గల్ఫ్ వెళ్లింది. చలాకీగా ఉండే నందిని కళ్ల ముందే మృతి చెందడం ఎంతో భవిష్యత్తు ఉన్న నందిని ఇకలేదన్న విషయంతో గ్రామం, పాఠశాలలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## గోపి కృష్ణ మృతి బాధాకరం ....నరేంద్ర వర్మ రాజు.

నిజం చెపుతా (బాపట్ల )

యాజలి గ్రామ వాసి ఇటీవలి కాలంలో ఆగంతకులచేతిలో అతి కిరాతకంగా హతమయ్యారు. విషయం తెలుసుకున్న బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి భరోసా కలిపించారు. గోపి కృష్ణ తల్లిదండ్రులను ఓదార్చారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన- కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



కల్వకుర్తి పట్టణం జూన్ 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన మున్సిపలిటీ లో పనిచేస్తున్న వెంకన్న తండ్రి నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు అన్న వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కౌన్సిలర్లు చిన్న గోరటి శ్రీను మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు,ప్రవీణ్ సాయి, రమేష్,దున్న సురేష్,గణేష్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన-లేబర్ ఇన్సూరెన్స్

**- సద్వినియోగం చేసుకోండి పద్మ అనిల్ ముదిరాజ్**
**- బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్.**



కల్వకుర్తి జూన్ 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరూ అర్హులు..ఏడాదికి కేవలం 22 రూపాయలు మాత్రమే,5 సంవత్సరాలకు కలిపి ఒక్కసారి కేవలం 110/- రూపాయలు మాత్రమే చెల్లించాలి .18 నుండి 55 సంవత్సరాల మహిళలు మరియు పురుషులు అర్హులు.తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ లను బ్యాంకు చలనకు జతచేసి షాద్నగర్ లేబర్ ఆఫీసులో ఇవ్వాలి.

**-: ప్రయోజనాలు:-**

పాలసీదారు సహజ మరణం పొందితే ?1,30,00/-రూ,,ఇన్సూరెన్స్ నామినికి వస్తాయి. ప్రమాదవశాత్తు మరణం వల్ల ?6,00,000/-రూ,, ఇన్సూరెన్స్ నామినికి వస్తాయి. ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు ఉంటే ఒక్కొక్కరికి వివాహ నజరానాగా 30 వేల రూపాయల చొప్పున వచ్చే అవకాశం ఉంది. 1 సంవత్సరం పాలసీ పొందిన తర్వాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగితే 50% వికలాంగులుగా ఉంటే ?2,50,000/- రూ,,100% ఉంటే ?5,00,000/-రూ.లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది.నోట్ - ఒక్కసారి 110/-రూపాయలు చెల్లిస్తే 5సంవత్సరాల వరకు చెల్లించవలసిన అవసరం లేదు. అంటే మీరుకేవలం సంవత్సరానికి 22/- రూపాయలు మాత్రమే చెల్లించినట్టు.ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి, విలువైనవి. దయచేసి ఈ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు చేపించుకోగలరు.మరింత సమాచారం కోసం ఎంపీడీఓ ,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ను ,లేబర్ కార్యాలయాలను సంప్రదించగరు.

## సిద్ధి వినాయకుని దర్శించుకున్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**- వారి సోదరుడు పట్లోల్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి**





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 25(నిజం న్యూస్):- నారాయణఖే ఈరోజు అంగారక సంకట చతుర్థి సందర్భంగా రేజింతల్ సిద్ధి వినాయకుడి దర్శించుకునీ నియోజకవర్గంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ విగ్నేశ్వరుడిని వేడుకున్న డా పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి.వారితో పండరి రెడ్డి. రాంచేందర్ మాజీ ఎంపీటీసీ లు .ఈశ్వరప్ప మాజీ సర్పంచ్.వినోద్ పటేల్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు .శంకర్ ముదిరాజ్ తాలూకా సంగం అధ్యక్షులు . బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు.అశోక్ డీలర్ .తదితరులు పాల్గొన్నారు.

## 350 ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు దీపిక గౌడ్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 25,( నిజం న్యూస్) మంగళవారం తెలంగాణ రాష్ట్రం రాజాపేట్ మండలం పాము కుంట గ్రామంలో 350 ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆలేర్ ఎక్సైజ్ సీఐ దీపికా గౌడ్ పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ మాజీ అధ్యక్షులు , పటేల్ వెంకటేష్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీత సెల్ అధ్యక్షులు, కొకన్వీనర్ తిరుమల కృష్ణ గౌడ్ ,రమేష్ గౌడ్ దేశం మహేష్ గౌడ్ పాల్గొన్నారు. రమేష్ గౌడ్ తన సొంత రెండు ఎకరాల స్థలంలో 350 ఈత మొక్కలను నాటడం జరిగినది గీతా కార్మికులకు గురించి అహర్నిశలు తపనతో ఈతముక్కలను నాటడం జరిగింది.

# బోనఫైడ్ విషయంలో వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ యాజమాన్యం దే తప్పు

- **బోనఫైడ్ కొరకు వెళ్లిన మల్లికార్జున్ తో అసభ్య ప్రవర్తన.**
- **న్యాయం జరిగే వరకు పోరాడుతాం కడారి సంతు యాదవ్.**
- **అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నా యజమాన్యం.**



కల్వకుర్తి జూన్ 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల పై అసభ్య ప్రవర్తన. బోనఫైడ్ కొరకు ఫోన్ చేసిన మల్లికార్జున్ ను రేపు వచ్చి బోనఫైడ్ తీసుకు వెళ్ళమని చెప్పినా యాజమాన్యం . మల్లికార్జున్ స్కూల్ కు వెలగ "పాత ఫీజు డ్యూ లేకున్నా, ఫీజు కట్టాలని అసభ్యంగా ప్రవర్తించిన వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ యజమాన్యం ". మల్లికార్జున్ డ్యూ రిజిస్టర్ చూపించమని కోరగా కావాలని డ్యూ రిజిస్టర్ లో పెన్సిల్ తో అప్పటికప్పుడు రాసి డ్యూ ఉందని రూ.5700/- వసూలు చేసిన యజమాన్యం.గత 12 సంవత్సరాలు క్రితం 4వ తరగతి చదివిన అనూష నీట్ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిది. పై చదువుల కొరకు మల్లికార్జున్ బోనఫైడ్ కొరకు వికాస్ ఎక్సలెంట్ స్కూల్ కి వెళితే అక్కడ ఆయనను స్టుపిడ్ ఫెలో,యూస్ లెస్ ఫెలో, మీరు ప్రైవేట్ స్కూల్లో చదివిన ముఖాలేనా అని దురుసుగా ప్రవర్తించిన స్కూల్ యజమాన్యం తీరు పై మల్లికార్జున్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ కు ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మరి దీని పై అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా? అసభ్యంగా ప్రవర్తించిన స్కూల్ యజమాని మార్దల్ వినోద క్షమాపణ చెప్పాలని కోరిన మల్లికార్జున్. క్షమాపణ కోరే వరకు న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. వాస్తవాలు తెలుసుకోవడానికి వెళ్లిన జర్నలిస్టులకు తప్పుడు సమాచారం ఇచ్చిన ప్రిన్సిపల్ భాస్కర్. యువ నాయకులు కడారి సంతు యాదవ్ మాట్లాడుతూ..నీట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని ని సన్మానించాల్సింది పోయి బోనఫైడ్ కొరకు వెళితే స్కూల్ యాజమాన్యం మల్లికార్జున్ తో పెండింగ్ ఫీజులు కట్టాలని ఒత్తిడికి గురి చేయడం సరి కాదన్నారు. వెంటనే యజమాన్యం మల్లికార్జున్ తో క్షమాపణ కోరాలని అన్నారు. లేదంటే స్కూల్ లో అడ్డగోలుగా ఫీజులు అక్రమ వ్యాపారం గా మార్చుకున్న వికాస్ ఎక్సలెంట్ హై స్కూల్ పై పోరాటం చేస్తామన్నారు . అధికారులు కూడా స్పందించి స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**- గ్రామ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి పెయింటింగ్ పనుల నిమిత్తం రూ.2,60,000/-(రెండు లక్షల అరవై వేల రూపాయల) విరాళం.**



తాడూరు మండలం జూన్ 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం పరిధిలోని పోల్మూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించండం జరిగింది.ఈ సందర్భంగా పోల్మూర్ గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయానికి రూ.2,60,000/- రూపాయలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్.రామచందర్ రెడ్డి, సి.భగవాన్, డి.హన్మంతు, జంగిరెడ్డి,రాం రెడ్డి తో పాటు గ్రామస్తులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో,స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,( నిజం న్యూస్) హబ్సిగూడా డివిజన్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాలేరు యమునాబాయి ట్రస్ట్ అయన కుమారుడు కాలేరు నవీన్ అద్వర్యం లో ఏర్పాటుచేసిన ,ప్రభుత్వ పాఠశాలలో,స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని 6వ తరవగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మేటీరియల్ వారి చేతులమీదగ ఇవ్వటం జరిగింది, అలాగే పాఠశాలకు సంబందించిన చిన్న చిన్న సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ, సమస్యపై సానుకూలంగా స్పందించి ఏటువంటి సమస్యనైనా తప్పకుండ నెరవేరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు అలాగే బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వరావు ,అజిత్ రెడ్డి , సురం శంకర్,చాంద్ పాషా , బొసాని పవన్, అద్విత్ , శ్యామ్ , నాని , చందు , లక్ష్మణ్ రావు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు,

## గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

రిపోర్టులు సకాలంలో అందజేయాలని సూచించారు.






వనపర్తి జిల్లా బ్యూరో 25 జూన్ (నిజం న్యూస్) ఏ.ఎన్.ఎంలు, ఆశాలతో తరచూ సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకొవాలని సూచించారు. మంగళవారం పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ ఎంతమంది అన్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగ్గా నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో చేస్తున్న పరీక్షలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల ల్యాబ్ లో పరీక్షలు చేయు విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు.ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి. ధరణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టర్ పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయానికి సందర్శించారు. ధరణి రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై ధరణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీడిఓ, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ అక్రిడేటెడ్ జర్నలిస్టుల బస్ పాస్ గడువు పొడిగింపు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూబ్ 25,( నిజం న్యూస్)రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల గడువును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) పొడిగించింది. ప్రస్తుత బస్ పాస్‌ల గడువు ఈ నెల 30తో ముగుస్తోంది. తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బస్ పాస్‌ల గడువును మూడు నెలల పాటు టీజీఎస్ఆర్టీసీ పొడిగించింది. అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. కాలపరిమితి పొడిగించిన ఈ బస్ పాస్‌లను గతంలో మాదిరిగానే ://టీజీఎస్ ఆర్టీసీ/జర్నలిస్ట్.%నశీ%?క్యాటగరి= ఫ్రెష్ లింక్ పై క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫొటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి. బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపికచేసుకోవాలి. ఈ దరఖాస్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్ లైన్ లో దృవీకరించిన తర్వాత జర్నలిస్టులకు బస్ పాస్‌లను టీజీఎస్ఆర్టీసీ జారీ చేస్తుంది. ప్రజా సంబంధాల అధికారి టీజీఎస్ఆర్టీసీ

## బోనాల పండగ నిధుల కోసం అప్లై చేసుకోండి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,( నిజం న్యూస్)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బోనాలకు సంబంధించిన నిధుల కేటాయింపు కోసం నిర్వహణ కమిటీలు హబ్సి గూడ లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అప్లికేషన్ పత్రాలు ఈఓ కి అందజేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గత సంవత్సరం దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన తెలిపారు.ఆశాడ బోనాల ఉత్సవాల కు అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## సంధ్య పై చదువుల కోసం అండగా నిలిచిన ఉప్పలచాలబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి మాడ్గుల మండలం జూన్ 25 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల్ మండలం పరిధిలోని కొలుకులపల్లి గ్రామానికి చేసిన తోడేటి సంధ్య అనే తన తల్లి కొన్ని రోజుల క్రితం చనిపోవడం జరిగింది. సంధ్య తల్లి చనిపోయిన నుండి జంగారెడ్డిపల్లి గ్రామంలో అమ్మమ్మ దగ్గర చదువుకుంది సంధ్య పై చదువులకు చదువుకోవడానికి అమ్మమ్మకు భారంగా మారింది అమ్మమ్మ మండే ఈదమ్మ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆశ్రయించింది.ఉప్పల చారిటబుల్ ద్వారా వెంకటేష్ వెంటనే స్పందించి సంధ్య అనే అమ్మాయిని ప్రజ్ఞ స్కూల్లో 9 తరగతి లో చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్,బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అజ్జు తుంగతుర్తి రవి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 25,( నిజం న్యూస్) నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ,జాయింట్ సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ , మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరిన అజ్జు ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీలో చేరిన అజ్జు గారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, విధానాలు పాటించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు మజర్,మహేశ్వరప్ప,ఉపేందర్, మాధవ్, విజయ్, అస్లాం, వేణుమాధవ్, బంటి, బన్ను, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నఎంపిపి వైయస్సార్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 25,( నిజం న్యూస్) మంగళవారము ఢిల్లీ పార్లమెంట్ లో మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు.వారిని ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఢిల్లీ పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం అనంతరం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికల ఆవిష్కరణ





భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్– 30 నా మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కే ఎం ఎస్ ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ వద్ద ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బానోత్ ఊక్లా నాయక్, రాష్ట్ర నాయకుడు ఉప్పరబోయినా రాంమూర్తి లు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతుకు నాటి నుండి పాలకులు సున్నం పెడుతున్నారని దేశానికి రైతే వెన్నుముక అని పలుకుతూ ఆ వెన్ను ముకను విరగగొడుతూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభం లోకి నేడుతున్నారని అనేక ఆర్థిక ఇబ్బందులతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని దేశంలో రైతు అనే వానికి భరోసా లేకుండా పోయిందని బ్యాంకు రుణాలు అప్పుల బాధతో రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వ్యవసాయ సంక్షోభం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న కూలి ప్రజానీకం పై కూడా పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు బంధు తదితర రైతు సంక్షేమ పథకాలు పాలకులు హామీల కే పరిమితం చేశారని, రైతు బంధుతో రైతు బాగు పడింది లేదని తక్షణమే ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు భరోసా పేరుతో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా అందించాలని కేంద్రంలో ఎన్డీఏ కూటమితో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గతంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని దేశంలో వ్యవసాయానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ తరుణంలో జరిగిన గత ఉద్యమాలను సమీక్షించు కొని నూతన భవిష్యత్ కార్యాచరణ కై మహబూబాద్ పట్టణంలో జూన్ 3న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ని జయప్రదం చేయాలని ఈ కౌన్సిల్ కు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు మేకల రమణ, లక్ష్మి పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్, నాయకులు ప్రియంక పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయం బయ్యారం రోడ్డు కనకదుర్గమ్మ అమ్మవారి గుడి వరకు రోడ్డు నిర్మాణ సమాచారం ఇవ్వండి

**– ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు**





భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరులో బొగ్గు టిప్పర్ల రాకపోక లు ప్రజల రవాణా కోసం కొత్తగా వేసిన రోడ్డు ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా కింద పడటం గాయాలు పాలవటం ఖాయం సివిల్ అధికారుల పర్యవేక్షణ కరువైందా సింగరేణి క్వాలిటీ కంట్రోల్ బోర్డు అధికారులు తనిఖీ లోపామా కారణం ఏదైనా సింగరేణి కార్మికులు కష్టించి పనిచేసి తెచ్చిన లాభాలను అధికారులు ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్నారనే వాదన ఏరియాలో బలంగా వినపడుతోంది, దీంతో మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబురావు స్పందించి రోడ్డు నాణ్యత పై ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు,సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఈ క్రింది సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నానన్నారు ,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయం నుండి పైలట్ కాలనీ మీదుగా మణుగూరు ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు వరకు వయా పైలట్ కాలనీ మీదుగా ఇటీవల నూతనంగా నిర్మించిన రోడ్డు కొన్ని చోట్ల సగం రోడ్డు పూర్తిగా పాడైంది ఇందుకు సంబంధించి ఈ క్రింది సమాచారం కోరుచున్నాను,రోడ్డు నిర్మాణ వ్యయం ఎంత ?టెండర్ పొంది మరియు పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ వివరాలు, రోడ్డు నిర్మాణం పూర్తి అయిన తర్వాత సింగరేణి క్వాలిటీ కంట్రోల్ బోర్డ్ వారు నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేపట్టారా చేపడితే వాటి వివరాలు ,నూతనంగా నిర్మించిన రోడ్డు విమర్శలకు తావు ఇచ్చే విధంగా పాడైపోయినది, బిల్లుల చెల్లింపులు ప్రక్రియ పూర్తి అయిందా దీనిపై సివిల్ విభాగం అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చేపట్టిన ఏమైనా చర్యల వివరాలు చేపట్టకపోతే దానికి సంబంధించిన వివరాలు కూడా రాత పూర్వకంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నానన్నారు.ఈ రోడ్డుకు పక్కనే ఉన్న డంప్ యార్డ్ నుండి వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహించి గతంలో దిగువనే ఉన్న గాంధీ నగర్ ను వరద నీరు ముంచెత్తిన అనుభవాల నేపథ్యంలో సివిల్ విభాగం అధికారులు తీసుకున్న చర్యల గురించి కూడా వివరాలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను, ఈ అంశంపై జిఎం గని కలిసి వివరణ అడుగుదామని ప్రయత్నం చేశానని ప్రయత్నం చేసిన ప్రతిసారి ద్వార పాలకుడు జిఎం ని కలవనివ్వటం లేదని దేవుడు వరం ఇచ్చినా కూడా పూజారి కరుణించడం లేదా అసలు దేవుడే భక్తుల్ని నిర్లక్ష్యం చేస్తున్నారా అర్థం కావటం లేదన్నారు, విజిటింగ్ హావర్స్ విజిటర్లకు ఉపయోగపడటం లేదని ఆయన వాపోయారు, సమాచార హక్కు చట్టం పట్ల కూడా వీరికి ఎంత మాత్రం గౌరవం లేదని ప్రభుత్వ రంగ సంస్థలో ప్రజలకు అధికారులు జవాబుదారి అని కానీ సొంత సంస్థ మాదిరిగా మేమే యజమానులం అన్నట్లుగా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్మిక సంఘాల నాయకులు సైతం ఇక్కడ గంటల కొద్దీ వెయిట్ చేయాల్సిందేనని,వారి ఓపికకు చేతులెత్తి మొకాల్సిందేనన్నారు,ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది అధికారుల వ్యవహార శైలిపై కూడా సింగరేణి ఉన్నతాధికారులు ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా స్పందించాలని కోరారు,మణుగూరు ఏరియా పారిశ్రామిక సంబంధాలు మెరుగుపరచాలని ఇక్కడి కొంతమంది అధికారుల శైలి పై సింగరేణి ఎండి ఎం బలరాం నాయక్ ని కూడా కలిసి ఏరియా పరిస్థితి వివరిస్తానని కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు.

## ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి

- **మణుగూరు జేఏసీ నాయకుల డిమాండ్**
- **అధిక ఫీజు వసూళ్లను కట్టడి చేయాలి**
- **అనుమతులు లేని విద్యాసంస్థలను నిలిపివేయాలి**
- **విద్య హక్కు చట్ట ప్రకారం 25% విద్యార్థుల ప్రవేశాలకు అనుమతించాలి**
- **ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు పొందిన ప్రైవేటు విద్యాసంస్థలు ఆదివాసీ బిడ్డలకు ఉచితంగా విద్యను అందించాలి**
- **విద్యార్థుల పట్ల వేధింపులకు పాల్పడిన ప్రైవేట్ విద్య సంస్థలను మూసి వెయ్యాలి**




జిల్లా ప్రతినిధి: జూన్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో విద్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నిర్ధారించడం కొరకు, కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు ప్రకటించి బహిర్గతం చేయాల్సి ఉన్నది. కానీ ఆ విధంగా కమిటీ ద్వారా కానీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఫీజులు నిర్ణహించకుండానే ప్రైవేట్ పాఠశాల యజమానులు వారికి ఇష్టం వచ్చిన విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేయుచున్నారు. విద్యా సంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు కావలసిన క్రీడా మైదానం, గ్రంథాలయం, సురక్షిత త్రాగునీరు, తగిన బోధన సిబ్బంది, బోధన సామాగ్రి, తదితర వంటి సదుపాయాలు లేకుండా కూడా.. అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు అటువంటి విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకుని అత్యధిక ఫీజులు వసూలను కట్టడి చేసి, విద్యార్థులకు విద్యాసంస్థలు నాణ్యమైన బోధన,నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక తహశీల్దార్, నిరంతర పర్యవేక్షణ చేయగలరని మనుగు జేఏసీ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యాహక్కు చట్టం, నిబంధనల ప్రకారము ఉచితంగా విద్యను అందించే కోటాలో, ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యను గిరిజనుల కు పూర్తి గా ఉచితంగా అందించాలని ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో సదరు విద్యాసంస్థలు విఫలం అయినాయి. కావున ఇప్పటికైనా నిరుపేద గిరిజనులకు విద్యా హక్కు చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో 100% ప్రవేశాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకుని విద్యా హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తూ, అత్యధిక ఫీజులు వసువులను కట్టడి చేయగలరని స్థానిక తహశీల్దార్ కు మణుగూరు జేఏసీ నాయకులు వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా.. ఎంపిడిఓ ను కలిసి, మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పెసా గ్రామసభ అనుమతి తప్పనిసరిగా స్వీకరించాలని. పంచాయితీ లోని పలు గ్రామాభివృద్ధి లో భాగంగా పెసా చట్టాన్ని అమలు చేస్తూ.. ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక పెసా కమిటీలను ఆహ్వానిస్తూ.. భాగస్వాములను చెయ్యాలని, గ్రామాల్లోని 1/70 చట్టానికి విరుద్ధంగా, పలు భూ బదలాయింపులు, రియల్ ఎస్టేట్ మాఫియా, బహుళ అంతస్తులకు, కబ్జా చేసిన ప్రభుత్వ భూములకు, విచ్చలవిడిగా ఇంటి పన్నులు.. కరెంట్ మీటర్లు.. ఇస్తూ, పలు వెంచర్లకు సహకరిస్తూ.. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని. ఇట్టి అక్రమాలపై ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని, అలా ఇస్తూ .. అధికార దుర్వినియోగం చేపడితే, భారీ ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని, సంబంధిత అధికారులను జేఏసీ కమిటీ హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా.. సంబంధిత అధికారు, ఎంపిడిఓ, ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి, పూర్తి స్థాయిలో సహకరిస్తామని, చట్టాలను గౌరవిస్తూ.. పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడె రవి కుమార్ దొర, ఉపాధ్యక్షులు పూనెం రమేష్, ఇర్ప రవి కుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, జేఏసీ కార్యదర్శి పూనెం నాగరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జ జ్యోతి బసు, కృష్ణ, నరేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల దరఖాస్తులను స్వీకరించిన ఎంఎల్ఏ జారే





దమ్మపేట జూన్ 25(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎంఎల్ఏ జారే ఆదినారాయణ క్యాంపు కార్యాలయం నందు ప్రజపాలన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబందించిన అధికారులను వారి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు.నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



దమ్మపేట జూన్ 25(నిజం న్యూస్): అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేసిన స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీలలో ఏక కాలంలోనే రెండు లక్షలు రూపాయలు రుణమాఫీ చేయడం ఆనందకర విషయం అని ఈ నిర్ణయం చరిత్ర తిరగ రాయడమేనని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, రైతుల ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట కల్పతరువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్,చిన్నశెట్టి యుగంధర్,చక్రాల మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్, చిన్నశెట్టి గోపి,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతాంగానికి సబ్సిడీ ద్వారా ఎరువుల అందించాలి

**– ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలి**
**– తాసిల్దారు రామకృష్ణకు ఆర్ ఐ లక్ష్మణ్ కి డిమాండ్స్ తో వినతిపత్రాన్ని ఇస్తున్న న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకులి సంఘం మండల నాయకత్వం**
**– సిపిఐ ( ఎంఎల్ ) జిల్లా న్యూడె మోక్రసి కార్యదర్శి రాజేంద్రప్రసాద్**
**– ( ఏఐకే ఎంఎస్ ) జిల్లా సహాయ కార్యదర్శి పోలిపొంగు నాగయ్య**
**– సిపిఐ ఎంఎల్ న్యూడే మోక్రసి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్**




( నిజం చెపుతాం ) జూన్ 25 పాలేరు,,నకిలీ విత్తనాలను అరికట్టాలని అదేవిధంగా రైతందానికి సబ్సిడీ ద్వారా ఎరువులు అందించాలని, రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీను రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మరియు అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండలంలో తాసిల్దార్ రామకృష్ణ కు వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతన్నకి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని పంట రుణాలను మాఫీ చేయాలనీ మరియు రైతులకు బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు ఇవ్వాలని అదేవిధంగా విత్తనాలు అనేక%శీ% కుళ్ళిపోయాయని తక్షణమే నకిలీ విత్తనాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఎరువులను సొసైటీల ద్వారా గ్రామాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా ఎరువులను(పిండి కట్టలు) అందించాలని వారు డిమాండ్ చేశారు. వానాకాలం రైతుబంధు రైతుల ఖాతాలో ఇంతవరకు జమ కాలేదని తక్షణమే రైతులకు రైతుబంధు ఖాతాలో వేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పోలేపొంగు నాగయ్య సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ఐ ఆఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు ఎస్కే సుబాహాన్ మండల నాయకులు పెరం వెంకటేశ్వర్లు,శ్రీనివాసరెడ్డి, మాల్సూర్,నాగయ్య,వెంకన్న తదితరుల పాల్గొన్నారు

## పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



చింతకాని జూన్ 25(నిజం చెపుతాం న్యూస్): మండలం పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9,10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి విద్యార్థులు ద్వారా సమాధానం రాబట్టారు. పాఠశాల విద్యా బోధన పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. పరీక్షలలో మంచి మార్కులు సాధించేందుకు దోహదపడే పలు అంశాలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్ నీ మర్యాద పూర్వకంగా కలిసినా రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

**– పలు సమస్యలు గురించి కలెక్టర్ కి వివరించి మేమరడం అందించిన: ఏడవల్లి**



భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కలెక్టర్ జితేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ,ఈ కార్యక్రమములో కలెక్టర్ కి పలు సమస్యలు వివరించడం జరిగింది ముఖ్యముగా పాల్వంచ మున్సిపాలిటీలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి,గతంలో రిజిస్ట్రేషన్ అయ్యి ఇల్లు కట్టుకున్న ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేకుండా ఆపిన సర్వే నంబర్ 444,817,999,727 గల వీటిని పరిశీలించి యదావిధిగా పూర్వంగా ఏవిధంగా రిజిస్ట్రేషన్ అయ్యియో అదేవిధంగా చేయాలని,మున్సిపాలిటీలో ఇల్లు కట్టుకునటకు పర్మిషన్ ఇవ్వాలని,పాల్వంచలో పబ్లిక్ పార్క్ కట్టాలని, మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పారదర్శకంగా మెరిట్ ప్రకారం ఇవ్వాలని దళారులకు అవకాశం ఇవ్వకుండా చూడాలని మేమరడం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో:పాల్వంచ పట్టణ మున్నూరుక్షాపు అద్యక్షులు చిన్నంశెట్టి రంగారావు, ఏ బ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి,పాల్వంచ పట్టణ,మండల ఓబీసీ అద్యక్షులు బి.ఎన్ చారి,కట్ట సోమయ్య,సీనియర్ నాయకులు ఆరుద్ర సత్యనారాయణ, ఐ ఎన్ టి యూ సి జిల్లా అధ్యక్షులు జెలీల్,సీనియర్ నాయకులు ముత్యాలహనుమంతరావు,ఇమ్మాన్యల్,రామ్ నాయక్,యూత్ నాయకులు యమ్మన భను తేజ,తదితరులు పాల్గొన్నారు.

## ఫారం 16 ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆఫీస్ నందు సిద్ధంగా ఉన్నాయి




భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లాభద్రాచలం:2023–2024 సంవత్సరం ఇన్కమ్ టాక్స్ కట్టిన ఫారం 16ను ఆల్ పెన్షనర్స్ కార్యాలయం పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి కార్యాలయంలో సిద్ధంగా ఉన్నవి వీటిని టాక్స్ కట్టినటువంటి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు వచ్చి ఫారం 16 తీసుకొని వెళ్లి ఈ ఫైలింగ్ చేసుకొనవచ్చును. కావున కార్యాలయం పని వేళలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పనిచేస్తాయి కావున సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు (ఇన్కమ్ టాక్స్ పడినవారు) వచ్చి తీసుకొని వెళ్లి ఈ ఫైలింగ్ చేసుకొనవలసినదిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, డి శివప్రసాద్, ఎస్ రాజబాబు, సుబ్బయ్య చౌదరి, నాళం సత్యనారాయణ, వై మంగయ్య తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ

**– చెక్కుల పంపిణీ లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు**




భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ నిరుపేద కుటుంబాలు పిల్లల పెళ్ళి చేసిన అనంతరం తన కుటుంబ అప్పుల భారం కాకుడాదనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. మారుమూల ప్రాంత ప్రజలు కూడా భరోసా కల్పిస్తుంది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీగా రవి నాయక్ ఐఏఎస్

● రవి నాయక్ ఐఏఎస్, కు కీలక భాధ్యతలు



స్టేట్ బ్యూరో, జూన్ 25, (నిజం న్యూస్)మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమర్ధవంతగా పనిచేసి అందరి ప్రశంసలు పొందిన రవి నాయక్ , ఐఏఎస్ కు అత్యంత ప్రతిష్టాత్మక తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రలో బోర్డ్ మెంబర్ సెక్రటరీ గా ప్రభుత్వం భాద్యతలు అప్పగించింది . మంగళవారం జరిగిన సాధారణ బదీలల్లో రవినాయక్ ను సెక్రటరీ హోదాలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవి నాయక్ జగిత్యాల ,మహబూబ్ నగర్ కలెక్టర్ గా సుదీర్ఘ కాలం పనిచేశారు. అంతక ముందు యాదాద్రి జిల్లా -హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా కూడా భాద్యతలు నిర్వహించారు. ముక్కుసూటి తనంతోపాటుసమర్ధత ,నిజాయితి అధికారిగా రవి నాయిక్ కు మంచి పేరు ఉంది. రవి నాయక్ సమర్ధతకు గుర్తింపుగా కీలకమైన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ హోదా ఇచ్చి గౌరవించింది రేవంత్ ప్రభుత్వం.

## లిక్కర్ ధర నిర్ణయించారు,కానీ స్కూల్ ఫీజుల ధర నిర్ణయించలేకపోయారు

**- సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వినర్ మాలోత్ సంతోష్ నాయక్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 25(నిజం న్యూస్ )క్వాటర్ ధర నిర్ణయించారు,కానీ స్కూల్ ఫీజుల ధర నిర్ణయించలేకపోయారు అని సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వినర్ మాలోత్ సంతోష్ నాయక్ అన్నారు అలాగే నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ల పై చర్యలు తీసుకోవాలి. అని ప్రైవేట్ స్కూల్లో దోపిడీని అరికట్టాలి - పర్మిషన్ లేకుండా పుస్తకాల అమ్ముతున్న వారి గుర్తింపును రద్దు చేయాలి అని వారు పేర్కొన్నారు.అదేవిందంగా విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి అని ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి.సర్కారు మారిన కూడా విద్యవ్యవస్థలో ఎటు వంటి మార్పు కనపడలేదు అని ఎల్. కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అధిక ఫీజుల దోపిడీ ఎక్కువ అయింది అని ఉన్నత అధికారులు స్పందించి ప్రయివేట్ స్కూల్ ల దోపిడీ ని అరికట్టాలి అని వారు అన్నారు.

## 2020, 24 వరకు మున్సిపాలిటీకి వచ్చిన నిధులతో ఏ పనులు చేశారో తెలపాలి

- 14వ ఫైనాన్స్ నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించారు.
- నాలుగు కోట్ల జనరల్ ఫండ్ నిధులు ఏమయ్యాయో తెలపాలి.
- ఓసి క్లబ్ ఎందుకు స్వాధీనం చేసుకోవట్లేదు. తెలిపి వెంటనే స్వాధీనం చేసుకోవాలి.
- ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి, 36 వ వార్డు కౌన్సిలర్ నీరజారెడ్డి ధర్మన్న.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,( నిజం న్యూస్) మహబూబాద్ మున్సిపాలిటీ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్మన్ , కమిషనర్ అధికారులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న పలు సమస్యలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమావేశం లో వారి దృష్టికి తీసుకువచ్చారు. 2020 24 వరకు మున్సిపాలిటీకి వచ్చిన నిధులు తో ఏ పనులు చేశారో తెలపాలన్నారు. 4 నాలుగు కోట్ల జనరల్ ఫండ్, 14 ఫైనాన్స్ నిధులు నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించారు. సమాధానం చెప్పాలన్నారు. ఓసి క్లబ్ ఎందుకు స్వాధీనం ఎందుకు చేసుకోవట్లేదో, తెలిపి వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆర్ఓబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు కరెంటు మీటర్లు లేక చిమ్మ చీకట్లో ఉంటున్నారన్నారు. వెంటనే ఇంటి నెంబర్లు ఇచ్చి కరెంటు మీటర్లు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్నికలు రెండు మూడు రోజులు ముందు ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం తమ వారికే 58 జీవో పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. 58 జీవోలో పట్టాలు వెంటనే ఇవ్వాలన్నారు. 59 జీవోలు పట్టాలు ఆలస్యం చేయకుండా వెంటనే ఇవ్వాలన్నారు. నిరుపయోగంగా ఉన్న రోడ్డు, స్వీపింగ్ మిషన్ , ములుగునూరు తీసే సిల్టింగ్ మిషన్ 75 లక్షలతో కొని పక్కకు పెట్టారన్నారు. మహబూబాబాద్ 36 వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించి పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా 36వ వార్డు కౌన్సిలర్ బి, నీరజారెడ్డి ధర్మన్న మాట్లాడుతూ, 36 వ వార్డు బ్యాంక్ కాలనీ లో గ్రీన్లాండ్ స్థలాన్ని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేశారని దాని అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. క్యాబిన్ రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను. 36వ వార్డులో ట్రాన్స్ఫార్మర్లు కు పెన్సిలింగ్ వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని అన్నారు.

# గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ చేయటమే ముఖ్య ఉద్దేశంతో "గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్"








**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

రామగుండం జూన్ 25, (నిజం చెబపుతాం) రిపోర్టర్ప్రజలకు మీ రక్షణ, భద్రత గురించి ఎల్లప్పుడూ... అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ పోలీస్ మీకోసం ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తూ, అసాంఘిక శక్తులను కట్టడి చేయడంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమైతు... సమస్యల పరిష్కారం కోసం ఈ గ్రామాల్లో పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, రూపొందించడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు మంచిర్యాల జోన్ చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆన్ అస్నాద్ గ్రామంలో "పోలీస్ నైట్ హాల్ట్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, హాజరై ప్రజలతో మాట్లాడి ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో ఈ పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... ప్రజలకు పోలీసులు దగ్గర కావడానికి పోలీస్ నైట్ హాల్ట్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది. గ్రామాలలో పోలీస్ నైట్ హాల్ట్ వల్ల ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. గ్రామంలోని సమస్యలను తెలుసుకుని ఇతర శాఖలకు సిఫారసు చేసే అవకాశం,శాంతియుత వాతావరణం కల్పించడంతో పాటు పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయవచ్చు అన్నారు. గతంలో ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఇతర సమస్యలు తెలుసుకోవడం జరిగింది. గ్రామాల్లో ప్రజలు అందరు ప్రశాంతంగా మెలగాలన్నారు. ఘర్షణలకు పాల్పడకుండా స్నేహ భావం తో ఉండాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిసై వారి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని, ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్ళి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, విద్యార్దులకు తెలిపారు. రైతులు నకిలీ విత్తనాల వలన మోసం పోవద్దని, పంట దిగుబడి లేక ఇబ్బందుల పాలు కాకూడదని సూచించారు. యువతను ఉద్దేశిస్తూ.. గంజాయి, మద్యం, పేకాట ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి, యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి రవాణా, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా యవత అసాంఘిక కార్యకలాపాలపైపు పెడదారి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు.గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాట్ల ఆవశ్యకత వివరించారు. అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతోపాటు, స్థానికేతరులపై నిఘా ఉంచడం జరుగుతుంది. గ్రామాల్లోకి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ కి సమాచారం సమాచారం ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. గ్రామంలో అనుమానితులకు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. ఈ కార్యక్రమం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, ఎన్ఐబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 21.22నుండి కెవిపిఎస్ జిల్లా సామాజిక చైతన్య తరగతులు

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,( నిజం న్యూస్)రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 21.22 తేదీలలో మహబూబాబాద్ కెవిపిఎస్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి తెలిపారు, మంగళవారం మహబూబాబాద్ జిల్లా స్థాయి సమావేశం కెవిపిఎస్ జిల్లా ఉప అధ్యక్షులు చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది, అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ, మతోన్మాద బీజేపీ 10 ఏళ్ల పాలన దళితుల పాలిట శాపంగా మారిందన్నారు. దళితులపైన 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం రద్దుకు అనేక రకాల కుట్రలు చేసిందన్నారు . దేశ ప్రజలు ఐక్యంగా తిప్పి కొట్టడంతో తోక ముడిచిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతుందని తద్వారా రిజర్వేషన్లను తుంగలో తొక్కి సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు కుల వివక్ష అంటరానితనాన్ని కొనసాగించడానికి బిజెపి సైద్ధాంతిక కృషి చేస్తుందన్నారు. అన్ని రకాల అసమానతలను అంతం చేయడానికి కేవీపీఎస్ నిరంతరం శ్రమిస్తుందన్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు బిజెపి పాలనకు అద్దం పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళితులకు బీజేపీ అన్యాయం చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్ర పన్నుతోందన్నారు దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేని పరిస్థితులు వచ్చాయన్నారు. బిజెపిని బలపరచడం అంటే మతోన్మాద శక్తులను మానవ మారణ హోమాన్ని బలపరచడమేనని ఆయన చెప్పారు. మతోన్మాదుల వల్ల దేశ సమైక్యతకు భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి రిజర్వేషన్లు పరిరక్షించుకోవడానికి దేశంలో వేల సంవత్సరాలుగా వేలుకొని ఉన్న కుల వ్యవస్థ దాన్ని బలపరుస్తున్న చాతుర్వర్ణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి కుల నిర్మూలన దిశగా భారతదేశం పయనించడానికి సమగ్ర అవగాహన కల్పించడానికి కెవిపిఎస్ చైతన్య తరగతులు దోహదం చేస్తాయన్నారు. అనేక ప్రజా సామాజిక ఉద్యమాలకు చేయూతనిచ్చిన మహబూబాబాద్ ప్రజానీకం కెవిపిఎస్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు జయప్రదానికి సంపూర్ణంగా సహకారం అందించాలని సామాజిక ఉద్యమాలను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీస్ జిల్లా నాయకులు మందుల మహేందర్ శేషం ప్రశాంత్ పులిపాక నాగరాజ్.ధారావత్ మల్లేష్ సోమవారపు, ఎల్లయ్య, మచ్చ వెంకన్న, పెంటిక వెంకట్, రాములు, పోలే పొంగు ప్రసాద్, ఖాదర్ బాబా, జానీ తదితరులు పాల్గొన్నారు.

## గార్ల రైల్వే స్టేషన్ లో డిఆర్ఎమ్‌కు ట్రైన్స్ నిలుపుదల చేయాలని వినతిపత్రం



గార్ల, జూన్ 25, నిజం న్యూస్:- గార్ల రైల్వే స్టేషన్ ఆదాయ వనరులు అనేకం ఉన్నందున నైజం నవాబు నుండి గార్ల రైల్వే స్టేషన్ కు పేరు ప్రఖ్యాతిగాంచిన స్టేషన్లో శాతవాహన లేదా ఇంటర్సిటీ నిలుపుదల చేయాలని, మరియు పూర్వపు ప్యాసింజర్లు ట్రైన్స్ గతం లాగానే పునరుద్ధరణ చేయాలని, గార్ల రైల్వే స్టేషన్ లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, నీటి సౌకర్యం డిస్ప్లే సౌకర్యాలు కల్పించాలని పలు రైల్వే ప్రధాన సమస్యలపై డోర్నకల్ రైల్వే డివిజన్ అధికారి భారతేష్ కుమార్ జైన్, విచ్చేసిన సందర్భంగా మెమోరాండం సమర్పించారు. మరియు గార్ల రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి సంపూర్ణంగా మరమ్మతులు చేయనందుకు వెంటనే అట్టి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి శాశ్వత మరమ్మత్తులు చేయాలని జీవంజిపల్లి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ తరపున కందునూరి ఈశ్వర్ లింగం పానుగంటి రాధాకృష్ణ కందునూరి శ్రీనివాస్ ఏసు మల్ల రాజశేఖర్ బాదం రాజేష్ మహమ్మద్ అబ్దుల్ బబ్లు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల, పనితీరుపై జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ



బయ్యారం:జూన్.25(నిజం చెపుతాం)మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది పనితీరుపై మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జెడ్పీ ఎస్ ఎస్ బయ్యారం, వెంకట్రాపురం గ్రామంలో ఉన్న బాలుర ,బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు పాఠ్య పుస్తకాలలో ముందుమాట. విద్యార్థుల న్యూ అడ్మిషన్, పిల్లల వివరాలు , అడ్మిషన్ ఫామ్. బుక్స్. యూనిఫామ్ ,పాఠశాల శుభ్రత ,సిబ్బంది హాజరు ,పాఠ శాలలో పలు రికార్డ్స్ పరిశీలించి సిబ్బంది కి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండలవిద్యా శాఖాధికారి చ%శీ%ద్రశేఖర్ ఆజాద్. డి ఎం ఎల్ టీ రమేష్,మండల రిసోర్స్ సెంటర్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల లో ఫ్రెషర్స్ పిల్లల కీ వెల్కమ్ పార్టీ

**- డిస్టిక్ కోఆర్డినేటర్ ఆర్ సమ్మయ్య**





వరంగల్ ప్రతినిధి జూన్ 25 (నిజం న్యూస్ ) సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల పర్వతగిరి నందు స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పిల్లలకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్( ప్రిన్సిపాల్) ఆర్. సమ్మయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆర్. సమ్మయ్య మాట్లాడుతూ ఈ అతి డబ్బా ఇయర్ ప్రారంభించిన శుభ సందర్భంగా మన స్కూల్ అండ్ కళాశాల పిల్లలకు చదువుతోపాటు మంచి ప్రోగ్రామ్ చేయించాలనే ఆలోచనతో ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పిల్లలకు కల్చరల్ ఆక్టివిటీ కూడా పిల్లలకు ఎంతో అవసరం పిల్లలతో మంచి జోష్ వస్తుంది అన్నారు. వెల్కమ్ పార్టీ కార్యక్రమంలో ఐదవ తరగతి పిల్లల నుండి 12వ తరగతి జూనియర్ కళాశాల పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ పిల్లలు ఆట పాటలతో పాటు డ్యాన్స్ ప్రోగ్రాములు మరియు స్టేజ్ మీద స్వేచ్ఛ ఇవ్వడం జరిగింది. ఇన్ని రోజులు స్కూల్లో అండ్ జూనియర్ కాలేజీలో ఉన్నటువంటి మాకు భోజనం వసతు గాని వాటర్ గాని టిఫిన్స్ గాని అనేక రకమైన సదుపాయాలు మాకు చాలా బాగున్నాయి అన్నారు. ప్రిన్సిపాల్ ఆర్. సమ్మయ్య సార్ మాకు హాస్టల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షిస్తూ పిల్లల చదువు గురించి గానీ భోజనం గురించి గానీ వాటర్ గురించి గానీ అన్ని సమస్యల మీద ఏ ప్రాబ్లం రాకుండా మాకు సార్ బాగా చూసుకున్నారని ఇలాంటి ప్రిన్సిపాల్ సార్ దొరకడం మాకు చాలా అదృష్టమని పిల్లలు అన్నారు. ప్రిన్సిపాల్ సార్ కు ఉపాధ్యాయ బృందానికి స్కూల్ అండ్ కాలేజీ అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది అని పిల్లలు అన్నారు. ప్రిన్సిపాల్ ఆర్ సమ్మయ్య మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ ముందు ముందు . పిల్లలకు ఉపయోగపడే ప్రోగ్రామ్స్ మరెన్నో చేస్తామని పిల్లల గురించి ఎంత సమయమైనా పిల్లల కోసం కేటాయిస్తామని అందుకు స్టాప్ టీచర్స్ అందరి సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షునిగా మోరె నాగేశ్వరరావు



మంగపేట,జూన్,25 (నిజం న్యూస్) తాడ్వాయి మండలం దామెరవాయి గ్రామంలో జ్వాలా చారిటాబుల్ ట్రస్ట్ చైర్మెన్ కోడెల నరేష్ మరియు ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ఆధ్వర్యంలో ట్రస్ట్ మండల కమిటి వేయడం జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో ఈ ట్రస్ట్ ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబందం లేకుండా అందరి అభిప్రాయం మేరకు ఈ వ్యక్తులను ఎన్నుకోవడం జరిగింది తాడ్వాయి మండల అధ్యక్షులు మోరె నాగేశ్వరరావు, ఉపాధ్యాక్షులు గా పోగు నగేష్ , ఇటుకారి కృష్ణ , ప్రధానకార్యదర్శి గా అప్పాజి తిరుపతయ్య , కార్యదర్శిగా మార్క ప్రణయ్ , సోషల్ మీడియా ఇంచార్జ్ గా బింకారి కార్తిక్ మరియు ముఖ్య కార్యవర్గ సభ్యులు గా నూశెట్టి రమేష్, లోడారి సమ్మయ్య, దందేర రంజిత్, బాగె కోటేష్, గ్రామ యువకులు అందరు సభ్యులుగా ఉన్నారు అందులో కొందరు లోడారి ప్రవీణ్ అద్దరి బిక్షపతి బింకారి ప్రణయ్ బాగే శ్రీహరి జాజ శ్రీనాథ్ ఎన్నికయ్యారు ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఇంకా కొంతమంది ని తీసుకోవాల్సి ఉందిని ఇంకా ఎవరైనా ఆసక్తి ఉండి మాతో సేవచేయాలని అనుకునేవారు మమ్మల్ని సంప్రదించగలరని ఆయన కోరారు త్వరలోనే జిల్లాలో ఉన్న మిగతా మండలాల కమిటీ లు వేస్తామని ఇవన్నీ అయిపోయాక జిల్లా కమిటీ కూడా వేస్తామని అన్నారు అనంతరం ట్రస్ట్ కు సహాకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోలి నరేష్ , వినోద్,వంశీ,స్వామి,కృష్ణ, మనోజ్,శ్రావణ్ మిగతా సభ్యులు పాల్గొన్నారు

# మైనింగ్ ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటాం

**- బసల్ట్ తవ్వకాలకు అనుమతులెవరిచ్చారు?**
**- సీపీఎం చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ అల్లి దేవేందర్**




చేవెళ్ల, జూన్25 (నిజం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఈనెల 27న నిర్వహించబోయే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని సీపీఎం చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ అల్లి దేవేందర్ అన్నారు. ఆ పార్టీ నాయకులతో కలిసి మైనింగ్ జోన్ ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. అంతారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 185 లో ఇప్పటికే సుమారు 54 ఎకరాల్లో, అలాగే హస్తేపూర్ గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 57లో ఇప్పటికే సుమారు 56 ఎకరాల్లో మైనింగ్ కొనసాగుతుండగా మళ్లీ కొత్తగా అంతారం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 185లో మరో 27 ఎకరాల్లో మైనింగ్ జోను ఏర్పాటు చేయడాన్ని, అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉన్న ఖనిజ సంపదను కోల్పోతామని అన్నారు. అంతారం, హస్తేపూర్ గ్రామాల్లో గత ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న లాటరైట్ మైనింగ్ వల్ల ఆ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ఏడాదిన్నర క్రితం లాటరైట్ తర్వాత బసల్ట్ తవ్వకాల గురించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా, ఆ ప్రజాభిప్రాయ సేకరణలో అధికారుల ముందు ఆ గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో బసల్ట్ తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదన్నారని, ఇక్కడి నుంచి మైనింగ్ ను పూర్తిగా తొలగించాలని అధికారులకు మొరపెట్టుకున్నారని గుర్తు చేశారు. కానీ ప్రభుత్వ అధికారులు, మైనింగ్ యాజమాన్యం కుమ్మక్కవ్వడంతో యధేచ్ఛగా మైనింగ్ యాజమాన్యం బసల్ట్ తవ్వకాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు బసల్ట్ తవ్వకాలకు అనుమతులు ఏవరిచ్చారని ప్రశ్నించారు. గత ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న మైనింగ్ వల్ల అంతారం, హస్తేపూర్ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బసల్ట్ తవ్వకాలు జరిపిన ప్రదేశంలో భూగర్భ జలాలు పైకి వస్తున్నాయని, దానికి తోడు వర్షాలకు కురిసిన వర్షపునీరంతా అక్కడ చేరి ఆ ప్రదేశమంతా కలుషితమైందన్నారు. మైనింగ్ తవ్వకాలతో ఆ ప్రదేశానికి చుట్టుపక్కల ఉన్నటువంటి రైతుల బోర్లు ఎండిపోతున్నాయని, బసల్ట్ తవ్వకాలలో భాగంగా బ్లాస్టింగ్ జరపడంతో ఆ చుట్టూ పక్కన రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మళ్లీ కొత్తగా మైనింగ్ జోను ఏర్పాటు చేసే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని తెలిపారు. మైనింగ్ తవ్వకాలతో భవిష్యత్ లో గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మైనింగ్ ఏర్పాటును వెనక్కి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎవరెన్ని కుట్రాలు, కుతంత్రాలు చేసినా అంతారం గ్రామ పరిధిలో మైనింగ్ జోను ఏర్పాటు చేయనిచ్చేది లేదని దేవేందర్ స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణను కొనసాగిస్తే గనుక కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. మైనింగ్ ను పరిశీలన చేసినప్పుడు తన వెంట జిల్లా సీపీఎం నాయకులు మస్కు ప్రకాష్ కారత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్..

**- 50 మందికి అస్వస్థత, ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స**




శేరిలింగంపల్లి, 25 జూన్ ( నిజాం న్యూస్ ) :- చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళా దక్షిత సమితి బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, సుమన్ హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత ఆదివారం హాస్టల్లో ఆహారం తీసుకున్న విద్యార్థుల్లో 50 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు. వారిని హాస్టల్ యాజమాన్యం వెంటనే సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. 50 మందిలో ప్రస్తుతం ఆరుగురు పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. ఇదే విషయంపై కాలేజీ యాజమాన్యాన్ని వివరణ కోరగా.. మా దగ్గర ఎవరికీ ఫుడ్ పాయిజన్ కాలేదని, మంజీరా నీటి సరఫరాలో కల్తీ నీరు సరఫరా కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని మహిళా దక్షిత సమితి బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, సుమన్ హాస్టల్ యాజమాన్యం తెలిపింది. కలుషిత నీటి సరఫరాపై మియాపూర్ ఏరియా వాటర్ వర్క్స్ అధికారి నాగప్రియను వివరణ కోరగా మంజీరా నీటి సరఫరాలో ఎలాంటి కలుషితం జరగలేదని, నీరు కలుషితం అయితే మియాపూర్ డివిజన్ పరిధిలో అంతటా జరుగుతుందని, కేవలం ఒకే చోట ఎలా జరుగుతుందన్నారు. ఇదే అంశంపై ఫుడ్ సేఫ్టీ అధికారి హృదయ స్పందిస్తూ వెంటనే సుమన్ హాస్టల్‌లో తనిఖీలు చేపడతామని తెలిపారు.

# సంధ్య చదువుకు అండగా నిలిచిన ఉప్పల ట్రస్టు




మాడ్గుల జూన్ 25( నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన తోడేటి సంధ్య తల్లి గత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందినాది.తల్లి మృతి చెందిన నాటి నుండి సంధ్య అమ్మమ్మ దగ్గర ఆమనగల్ మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉంటు చదువుకునేది.సంధ్యకు చదువును చెప్పించడానికి అమ్మమ్మ అయినా మండే ఇదమ్మ దగ్గర ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను ఆశ్రయించినాది అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సొంత ఖర్చులతో ఆమనగల్ లోని ప్రైవేటు పాఠశాల అయిన ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో మంగళవారం చేర్పించినారు.సంధ్య అమ్మమ్మ అయిన మండే ఈదమ్మ ఆయనకు కృతజ్ఞతలు తెలిపినాది.

# కలెక్టరేట్‌లో దొంగలు పడ్డారా..?

- **పలు శాఖల కీలక దస్త్రాలు గల్లంతు..?**
- **స.హ చట్టం ద్వారా సమాచారం కోరడంతో వెలుగు చూసిన వైనం.!**
- **ఇది ఇంటి దొంగల పనేనా..!**
- **కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు..!**
- **జిల్లాలోని పలు తాసిల్దార్ కార్యాలయాల్లోనూ ప్రశ్నార్థకంలో పలు కీలక దస్త్రాలు..?**




సంగారెడ్డి జూన్ 25 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ కార్యాలయం (కలెక్టరేట్) అంటే ఆషామాషీ కాదు.జిల్లాకు సంబంధించిన అన్ని శాఖలకు చెందిన సమాచారం కలెక్టర్ రేట్ లోని సెక్షన్ కార్యాలయంలో నిక్షిప్తమై ఉంటుంది.ఏ సమాచారాన్ని అయినా భద్రపరచడానికి కలెక్టరేట్ లో ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ విభాగం ద్వారా జిల్లాకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అంతర్జాలంలో,దస్త్రాల రూపంగా నిక్షిప్త పరుస్తారు.అందులో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం అంటే ఎంతో ముందు చూపుతో ఉపయోగకరంగా నిర్మించారు.అయితే సమాచారాన్ని భద్రపరచాల్సిన కలెక్టరేట్ లోని సెక్షన్ అధికారుల నిర్లక్ష్యమో,లేక తమ ద్వారా జరిగిన తప్పులు వెలుగు చూడకుండా ఉండడానికి చేసిన సాహసమో మొత్తానికి కలెక్టరేట్ లోని సెక్షన్ కార్యాలయంలో దస్త్రల సమాచారం మాయమైంది.ఈ విషయం సమాచారం కోరిన బాధితునికి సెక్షన్ అధికారులు మీరు కోరిన సమాచారం తప్పిపోయింది అంటూ 'మౌఖికంగా' సమాధామిచ్చి చేతులు దులుపుకున్నారు.అసలు విషయానికి వస్తే సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణానికి చెందిన వ్యక్తి తనకు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కావాలని కోరారు. స హ చట్టం నిబంధనల ప్రకారం సమాచారం కోరడానికి చట్టప్రకారం అవలంభించ వలసిన అన్ని విధి విధానాలు పకడ్బందీగా పాటించినప్పటికీ కూడా బాధితునికి తానుకోరిన సమాచారం ఇవ్వలేకపోయారు. అంతే కాకుండా ఎదో ఒక కారణం చూపెట్టి 'సంబంధిత ద్దస్త్రవేజులు వాటి సమాచారం గల్లంతు ఐయ్యింది' అనే విషయాన్నీ బయటికి రాకుండా జాగ్రత్తపడ్డారు. చివరి ప్రయత్నంగా బాధితుడు స హ చట్టం ప్రకారం దస్త్రవేజుల పరిశీలన చెయ్యడానికి దరఖాస్తు పెట్టుకొన్నాడు. ఆ ప్రక్రియలో పిఐఓ 16-05-2024 తేదీ నాడు దస్త్రవేజుల పరిశీలన చెయ్యడానికి కలెక్టర్ కార్యాలయానికి రావలసిందిగా వుత్తరం ద్వారా దరఖాస్తు దారునికి తెలియపరచడం జరిగినది. ఆ క్రమంలో దరఖాస్తు దారుడు కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్ళాడు. అయితే విషయం తెలుసుకున్న సెక్షన్ అధికారులు ఇక తప్పదు అని అతనిని పిలిచి మీరు కోరిన సమాచారం ప్రస్తుతం మా కార్యాలయంలో అందుబాటులో లేదు.అది ఎక్కడో గల్లంతు అయింది, అంటూ తేల్చి చెప్పేశారు. దీంతో అవాక్కైన బాధితుడు సోమవారం జిల్లా కలెక్టర్లకు ఈ విషయంపై ఫిర్యాదు చేశాడు. ఇది ఇంటి దొంగల పనేనా.?జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతి జిల్లాలోని పలు శాఖల అధికారుల పనితీరుపై చాలా సందర్భాల్లో పద్ధతి మార్చుకోవాలని సూచించినప్పటికీ చాలా శాఖల్లోని అధికారుల్లో మార్పు రావడం లేదు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సెక్షన్ అధికారులను ఏదైనా సమాచారం కోసం సంప్రదిస్తే వారు సమాచారం కోరిన వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సమాచారం ఇవ్వడానికి వీరికి ఎందుకు ఇబ్బంది.? అంటూ చాలా సందర్భాల్లో బాధితులు వాపోయిన సందర్భాలు ఉన్నాయి..!ఇది ఇలా ఉంటే ఎంతో భద్రంగా ఉండాల్సిన దస్త్రాలు మాయమవడానికి గల కారణం ఏమిటి..?ప్రస్తుతం జిల్లాకు సంబంధించిన అన్ని సమాచారాలను అంతర్జాలంలో నిక్షిప్త పరుస్తున్నారు.మరి సదరు బాధితుడు కోరిన సమాచారం అందుబాటులో లేదు అని చెప్పడానికి గల కారణం ఏమిటి..?ఈ సమాచారం,దస్త్రాలు గల్లంతవ్వడం ఇంటి దొంగల




పనేనా..?అన్న అనుమానాలు ఉన్నాయి. కంచె చేనుమేసిందా అనే విధంగా వ్యవహరిస్తున్న సెక్షన్ అధికారుల తీరుపై తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ నిషితంగా విచారణ జరపాల్సిన అవసరం ఎంతో ఉంది..!జిల్లాలోని పలు తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రశ్నార్థకంలో పలు కీలక దస్త్రాలు..?సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సెక్షన్ కార్యాలయంలోనీ కీలక దస్త్రాలు గల్లంతు వ్యవహారం సమాచార హక్కు చట్టం దరఖాస్తు ద్వారా వెలుగు చూసినట్లు జిల్లాలోని పలు తాసిల్దార్ కార్యాలయాల్లో కీలక దస్త్రాలు ప్రశ్నార్థకంలో ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చాలా మటుకు మండల కేంద్రాల్లో సమాచారం కోరితే ఆయా తహసిల్దార్ కార్యాలయాల్లో ఇదే సమాధానం వెలుగు చూస్తుందని తెలుస్తుంది.పలు శాఖలోని కొందరు అధికారులు అవినీతికి పాల్పడి అవి ఎక్కడ బయటపడతాయో నన్న భయంతో తాము బదిలీపై వెళ్లే సమయంలో ఆ దస్త్రాలను మాయం చేస్తున్నాట్లు ఆరోపణలు ఉన్నాయి.ఎంతో భద్రంగా భద్రపరచాల్సిన కీలక దస్త్రాలు మాయమవడం శుభ పరిణామం కాదు..! ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని అన్ని కార్యాలయాల్లోని సమాచారాన్ని భద్రపరిచేలా చూడడం ఎంతో అవసరం ఉంది. కనుక జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటే ప్రజలకు, ప్రభుత్వానికి సంబంధించిన కీలక దస్త్రాల సమాచారం భద్రంగా ఉండే అవకాశం ఉంది.!

# ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలసి ఘనంగా సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్





శేరిలింగంపల్లి, 25 జూన్ ( నిజాం న్యూస్ ) :- ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ని, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ,మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కే అరుణ గారిని ఈ రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ఢిల్లీలోని వారి నివాసంలో ప్రత్యక్షంగా కలిసి శాలువతో సత్కరించి వారికి శుభాభివందనాలు తెలియజేశారు.ఢిల్లీలో బీజేపీ ఎంపీ అభ్యర్థులను కలువడం చాలా సంతోషంగా ఉందని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో బిజెపి మరింత బలపడడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ఇన్చార్జి ఎంపీపీకి లేదు

**- ప్రజాసేవయే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**
**- మహేశ్వరం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, జూన్ 25 నిజం, న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ కు లేదని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోతు రాజు నాయక్ అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరంలో ప్రభుత్వ భూమి కబ్జాలు కాకుండా ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని దానికి మా వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు. మాటిమాటికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గాన్ని రాత్రింబవళ్లు కష్టపడి ఎంతో అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా గాని ప్రజాసేవనే ధ్యేయంగా ఆమె పని చేస్తున్నారని ఆయన తెలిపారు. వైస్ ఎంపీపీ గా ఈ మధ్యనే ఇన్చార్జ్ ఎంపీపీగా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది అంటే అది ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బిక్షనే అని ఆయన అన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యే పై భూ కబ్జాదారులు అంటూ మాట్లాడడం సరికాదని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎక్కడ ఏ భూమిని కబ్జా చేశారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. వైస్ ఎంపీపీ గా ఉన్న సమయంలో సునీత ఆధ్యా నాయక్ ఎన్నో అభివృద్ధి పనులను చేయించుకున్నారని ఆయన తెలిపారు. మరికొన్ని రోజుల్లోనే ఇన్చార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ చేస్తున్న అక్రమాలను బయట పెట్టడం జరుగుతుందని ఆయన ధ్వజమెత్తారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేసేటప్పుడు ముందు మీ చరిత్రను తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. అనంతరం మహేశ్వరం మండలంలో కుల సంఘాలకు ఇచ్చిన భూమి యొక్క వివరాలను ఇవ్వాలని వారు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనందం, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, కో- ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ, శివగంగ దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మునగపాటి నవీన్, మాజీ సర్పంచ్ మెగావత్ రాజు నాయక్, సలీం, మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

**- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్ (బాలన్న).**



మహేశ్వరం జూన్ 25 నిజం, న్యూస్ ప్రతినిధి: ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీపై తీర్మానం చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర బాలకిషన్ బాలన్న అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిన శంకర్ యాదవ్ తో కలిసి రెండు లక్షల రుణమాఫీ పై క్యాబినెట్లో తీర్మానం చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులను ఆనందంగా ఉంచడం కోసమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆయన హర్షం వ్యక్తపరిచారు. నేడు రైతు కండ్లలో ఆనందం కనిపిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లంకి ధనరాజ్ గౌడ్, బండి మసుదన్ రావు, సరూర్నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ, మీడియా ఇంచార్జ్ మోగిల్ల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందడి జంగారెడ్డి, నయూమ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు యూనస్, కట్ట శ్రీనివాస్, గౌలిగూడ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



మహేశ్వరం, జూన్ 25 నిజం, న్యూస్ ప్రతినిధి: మంగళవారం ఢిల్లీలో లోక్ సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తెలంగాణ పార్లమెంట్ సభ్యులు డా"మల్లు రవి, మరియు చామల కిరణ్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి గార్లను మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలుసుకొని శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఇతర నాయకులు.

# ఆ స్థలం సంగం దేవాలయంగుడిదే: మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రాహుల్ దాస్ బాబా

గండిపేట్, జూన్ 25 (నిజం చెపుతాం): ముచుకుందా నది త్రివేణి సంగం రామలీల మైదానం స్థలం శ్రీ రామాలయం గుడిదేనని ఆలయ మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రాహుల్ దాస్ బాబా తెలిపారు. లంగర్ హౌస్ ముచుకుందా నది త్రివేణి సంగం రామలీల స్థలం కొందరు కబ్జా చేస్తున్నట్లు టూరిజం శాఖ అధికారులను అడ్డుకున్నట్లు సిపిఐ నేత వెంకట్ రెడ్డి సీఎంకు లేక రాసిన దానిలో నిజం లేదని, వాస్తవాలు తెలుసుకోవాలని మఠాధిపతి రాహుల్ దాస్ బాబా విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మఠాధిపతి మాట్లాడుతూ గత ఎనిమిది వందల యాభై సంవత్సరాలుగా రామలీల మైదానం స్థలం గుడిదేనని తెలిపారు. అయితే టూరిజం శాఖ అధికారులు ఇటీవలే వచ్చి ఫెన్సింగ్ చేసేందుకు ప్రయత్నాలు చేయగా స్థానిక అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఈ స్థలం రామ లీల మైదానం దేనని తెలిపారు. టూరిజం శాఖకు చెందిన భూమిలో బాపు స్మారక భవనం ఉందని పేర్కొన్నారు. అయితే దానికి అనుకొని ఉన్న స్థలం దేవాలయం దేనని అది టూరిజం శాఖకు చెందిన స్థలం కాదని సిపిఎం నేత వెంకట్ రెడ్డి గుర్తించాలని మఠాధిపతి తెలిపారు.దేవాలయం ముందున్న స్థలం శ్రీ రామలీల మైదానం లో ప్రతి సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం తో పాటు కార్తీక పౌర్ణమి వేడుకలు, దసరా ఉత్సవాల వేడుకలు తోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ స్థలంలో జరుగుతాయని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్థానిక అఖిలపక్ష నాయకులు బాల ప్రసాద్ తివారి, రవీందర్ రెడ్డి, వినేశ్ సింగ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, మాతాంగి రమేష్, దాసు, జెన్న సుధాకర్, కమలాకర్, పాండు కుమార్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, ఆమంచి శ్రీకాంత్ తో పాటు స్థానిక నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జూన్ 25,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణానికి చెందిన ఎడ్ల మహేష్ అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి వెంట నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, అంబాటి చందు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తంగళ్లపల్లి, జూన్ 25, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన నేత కార్మికుడు ముదిగొండ నరేష్ (34) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లగిశెట్టి శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి మానవతా దృక్పథంతో 5000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు శ్రీగాద మైసయ్య 2000 ఆర్థిక సహాయం అందించారు, అనంతరం వారు మాట్లాడుతూ నేత కార్మికులు అందరూ మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరడం జరిగింది. వీరి వెంట స్థానిక నాయకులు గడ్డం మధుకర్ (చోటు), శ్రీరాం నరేష్, కొంపెల్లి శ్యామ్, బల్ల లక్ష్మీపతి, శ్రీరాం అంబాదస్, గోరింటాల బాలరాజు, గుంటుక మహేష్, మామిడాల శ్రీనివాస్, చిలగాని నరేష్, బిట్ల భరత్, ధ్యావనపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నను పరామర్శించిన ఆలయ సూపరిండెంట్ సిరిగిరి శ్రీరాములు, రిపోర్టర్స్



వేములవాడ,జూన్ 25,(నిజం చెపుతాం)హైదరాబాద్ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి వచ్చిన జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ని పరామర్శించిన రాజన్న ఆలయ సూపర్డెంట్ సిరిగిరి శ్రీరాములు, రిపోర్టర్స్.

## అభివృద్ధి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**- స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 25 (నిజం చెపుతాం)కొడంగల్ నియెజకవర్గంలో అభివృద్ధి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కొడంగల్ నియోజక వర్గంలో జరుగుతున్న, జరగాల్సిన అభివృద్ధి నిర్మాణ పనుల పై పి ఆర్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ ఈ ఈ లతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా కొడంగల్ నియోజకవర్గంలోని కొస్గి, మద్దూరు, గుండుమల్, కొత్తపల్లి మండలాలలో ప్రతిపాదించిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రానికి, మండల కేంద్రాల నుంచి గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని, ఇప్పటివరకు మద్దూరు, కోస్గి మండలాలలోని అన్ని గ్రామాలకు ఆయా మండల కేంద్రాల నుంచి రోడ్లు ఉన్నాయా ? ఉంటే ప్రస్తుతం ఆ రోడ్ల పరిస్థితి ఎలా ఉందని పంచాయతీరాజ్ ఈఈ హిర్యా నాయక్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ రోడ్డు లేని చోట కొత్తగా రోడ్లు వేయాలని సూచించారు. కొత్తవాటికి ప్రతిపాదనలు పంపాలన్నారు. మద్దూరు, కోస్గి, గుండుమల్, కొత్తపల్లి మండలాల నుంచి కొత్తగా వేసే సింగిల్ లైన్, డబుల్ లైన్ రోడ్ల పనులకు టెండర్లు ముగిశాయని, అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉందని ఆర్ అండ్ బి ఈ ఈ రాములు అదనపు కలెక్టర్ కు తెలిపారు. తొందరగా అగ్రిమెంట్ చేసి పనులు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ మాయంక్ మిత్తల్ ఆదేశించారు. మద్దూరు మండల కేంద్రంలోనూ రోడ్డు విస్తరణ పనుల కు అగ్రిమెంట్ చేయించాలన్నారు. ఇంకా ఎక్కడైనా రోడ్ల నిర్మాణం అవసరమైతే ప్రతిపాదనలు చేసి పంపించాలని సూచించారు. రెండు మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు పూర్తయిన వాటిలో పది పాఠశాలల ను ఎంపిక చేసి రంగు లు వేయించాలని చెప్పారు. వాటిలో ఫర్నిచర్ ఎంత అవసరమో పరిశీలించి చెప్పాలని డీఈవో అబ్దుల్ ఘని కి తెలిపారు. పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వీటితో పాటు ఆ రెండు మండలాలలో మిషన్ భగీరథ తాగునీటి పథకానికి సంబంధించి మిషన్ భగీరథ ఈఈలు వెంకట్ రెడ్డి, రంగారావుతో అదనపు కలెక్టర్ చర్చించి, తాగునీటి సరఫరా ను మెరుగు పర్చాలన్నారు. అవసరమైన చోట్ల కొత్తగా పైప్ లైన్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూన్ 26న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయ వంతం చేయాలి

**- ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్25, (నిజం చెపుతాం)ఏబీవీపీ రాష్ట్ర శాఖ జూన్ 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా సంస్థల బంద్ కి పిలుపునిచ్చిందని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ, సమస్యల పైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసి నప్పటికీ పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొక వైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం ఇవేవీ పట్టించుకోనటు వంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుందని, అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల జూన్ 26వ తేదీన పాఠశాల బంద్ కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని తెలియ జేశారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు బంద్ కు సహకరించి, బంద్ ని విజయవంతం చేయాలని కోరారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేసి, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు, నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, వెంటనే అధికారులను నియమించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని, అందిస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్యావెంజర్లను నియమించాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ టౌన్ సెక్రటరీ శివసాయి ఎస్ఎఫ్డి కన్వీనర్ లోపెల్లి రాజు రావు, ఎలాగందుల శ్రీనివాస్, కాసారపు నితిన్, అనిల్, గౌతమ్, సాయి, పవన్, జగన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 27న జరిగే నేతన్న దీక్షను విజయ వంతం చేయండి

**- సిఐటియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ పిలుపు:**




రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 25, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల లో గల బివైనగర్ లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను కాలయాపన చేయకుండా వెంటనే అందించాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూన్ 27 గురువారం రోజున చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద నేతన్న దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సబ్సిడీ డబ్బులు రావలసిన కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సిరిమల్ల సత్యం, అన్నల్దాస్ గణేష్ , రాజమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**- హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కల పరిశీలన:**
**- మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి:**
**- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**
**- పలు రైస్ మిల్ ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**








జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 25(నిజం చెపుతాం):గ్రామ పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, పైడి మదుగు, కోరుట్ల పట్టణంలో గ్రామ పంచాయతీలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికి సరఫరా అవుతున్నాయా లేదా అని సర్వే ద్వారా తెలుసుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మాదాపూర్ లో విఘ్నేశ్వర రైస్ మిల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. కోరుట్ల పట్టణంలోని సివిల్ సప్లై ఆధ్వర్యలో ఉన్న మండల స్థాయి గోదాంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ప్రకాశం రోడ్డులో గల ముంపు ప్రాంతాలలో గల కంచెర కుంట చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు సరైన వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయా, సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన డయాలసిస్ సెంటర్ ను, నిర్మాణంలో ఉన్న హాస్పిటల్ కొత్త బిల్డింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ సంపత్ రావు, కోరుట్ల ఆర్. డి. ఓ. ఆనంద్ కుమార్, సివిల్ సప్లై సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులా! వడ్డీవ్యాపారులా

**- మండల విద్యాశాఖాధికారి మౌనం .. జోరుగా వడ్డీ దందా..**




( నిజం న్యూస్ జూన్ 25 ఆకాష్ జుక్కల్ ) కామారెడ్డి జిల్లాలో వడ్డీ వ్యాపారులే గాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు సైతం చిట్టీల పేరుతోనో, ఆస్తులు తమ పేరుతో చేసుకునో వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్రధానంగా జుక్కల్ నియోజకవర్గ పరిధిలో గల బిచ్కుంద మద్నూర్ మండలలలోని ఉపాధ్యాయ వర్గం లో దాదాపు 60 శాతం ఉపాధ్యాయులు చిట్టి వ్యాపారం చేసుకుంటూ, పాఠశాల విధులకు డుమ్మాలు కొడుతూ ఆయా రాం..గయా రాం అన్నట్లు చాప కింద నీరులా 3 పువ్వులు 12 కాయలు అన్నట్లు దర్జాగా వడ్డీకి చక్రవడ్డీ, భూ చక్ర వడ్డీ వేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమేననీ స్పష్టం అవుతోంది. ఉపాధ్యాయుల బ్యాంక్ ఖాతాలపై ఇన్కమ్ టాక్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే వడ్డీ వ్యాపారం చేసే ఉపాధ్యాయులు దొరికే అవకాశం ఉందని పలువురు అనుకుంటున్నారు. విద్యా బుద్దులు నేర్పే బడి పంతులు చిట్టీ వసూళ్ళకని రిజిస్టర్ లో దొంగ సంతకాలు చేసుకొని వడ్డీ వసూళ్లకు వెళ్లిపోతున్నారు. వాళ్ళు తిరిగి వచ్చేవరకు తోటి ఉపాధ్యాయులు చూసుకుంటూ, వీరి వంతు రాగానే వాళ్ళు చూసుకుంటూ సకుటుంబం సపరివారం అన్నట్లు నడుస్తుంది వీరి యవ్వారం. జుక్కల్ నీయోజకవర్గ ఎమ్మెల్యే దీనిపై ప్రత్యేక దృష్టి సారించి జుక్కల్ నియోజకవర్గ ఉపాధ్యాయ వ్యవస్థను దారి లో పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## ఈటల రాజేందర్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు సుభాష్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 25,( నిజం న్యూస్) మంగళవారము మధ్యాహ్నము ఢిల్లీ పార్లమెంట్ లో ఈటల రాజేందర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు, అనంతరం వారి నివాసంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు,

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 25(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ను కేసీఆర్ గారి వ్యవసాయ క్షేత్రం ఎర్రవల్లిలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విట్టల్ రావు పటేల్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర చారి నాయకులు దస్తగిరి తదితరులు ఉన్నారు.

## మండల ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో ఉన్న వైన్ షాపును ఊరి అవతలకి మార్చాలని తాసిల్దార్ కి వినతి పత్రం



( నిజం చెపుతాం ) జూన్ 25 తిరుమలాయపాలెం,,బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ సమీక్షా సమావేశం మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర సాహూ, బిఎస్పి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, మిరియాల నాగరాజు, విచ్చేసినారు .ఈ సందర్భంగా అసెంబ్లీ పరిధిలోని నాలుగు మండలాలలో గల ప్రజా సమస్యల గురించి చర్చించడం జరిగింది. ముఖ్యఅతిథి బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర సాహూ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు ఆనుకొని ఉన్న వైన్ షాప్ వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుందని చదువు మీద కాన్సెంట్రేట్ చేయలేరని వైన్ షాప్ కారణంగా ఇంతకుముందున్న మెయిన్ గేటును పూర్తిగా మూసివేసి వేరే మార్గంలో నడుస్తున్నారని అలాగే అదే రూట్ లో ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నందున ఆ వైన్ షాపును ఊరికి దూరంగా మార్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇదే అంశంపై మండల తాసిల్దార్ కి ఒక వినతి పత్రం కూడా ఇవ్వటం జరిగింది. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి అధికారంతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు ,అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే , అసెంబ్లీ నాయకులు పోలిపొంగు మన్సూర్ వెంకటేష్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఎరువుల దుకాణాలు తనిఖీలు

**- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు**



జిల్లా ప్రతినిధి: జూన్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలొ గల సీతంపేట బయ్యారం పినపాక గ్రామాలలో గల ఎరువుల దుకాణాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వి బాబురావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసినటువంటి ప్రతి వస్తువుకు బిల్లులు ఇవ్వాలని ఎరువుల దుకాణ యజమానులకు సూచించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు అనంతరం ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మాలి అన్నారు. అధిక ధరలకు అమ్మిన యెడల వారి దుకాణాల లైసెన్సును చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఏవో వెంకటేశ్వర్లు, కరకగూడెం మండల ఏవో చటర్జీ, అశ్వాపురం మండల ఏవో సాయి శాతన్, పినపాక మండలం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడి అభివృద్ధి

**- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ.**

ఏటూరునాగారం(ములుగు)జూన్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్.త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన.జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి.పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు.పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి.పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన లతో కలిసి పాల్గొన్నారు.పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు



ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు %శ్రీ%.అంగన్ వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించు కుంటూ ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు.చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి



గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు.శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అంగన్ వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్ వర్క్స్, పెండింగ్ వర్క్స్, ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనుల పై పూర్తి నివేదికలు రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో సమావేశం లో సి డి పి ఓ స్వాతి, డి సి పి. ఓ ఓంకార్, సి ఎ, పి ఎస్ సి లు తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల చిన్నారిపై లైంగిక అత్యాచారం చేసిన మూరు?న్ని కఠినంగా శిక్షించాలి

**- బేళ్లు రాకుండా కేసులు పెట్టాలని సారపాక సెంటర్లో ఐద్వా మహిళా సంఘం**

భద్రాచలం జూన్ 25 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా.సారపాక:వ్యవసాయ కార్మిక సంఘం దిశ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో ప్రజలకి ఇబ్బంది కలక్కుండా 15 నిమిషాలు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాహ లక్ష్మి మాట్లాడుతూ బూర్గంపాడు మండలం గాంధీ నగరంలో చిన్నారిపై అత్యాచారం చేసిన జార?ండ్ కు చెందిన కుందల్ కు జీవితాంతం బయటికి రాకుండా అధికారులు ఆ రకమైన కేసులు పెట్టాలని తెలిపారు.చిన్నారిపై జరిగిన సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నామని దారుణమైన బాధాకరమైన విషయం పోలీసు వారు ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠినమైన శిక్షలు విధించాలని కూడా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు లీలావతి బూర్గంపాడు మండల కార్యదర్శి పాపినేని సరోజన వ్యకస మండల అధ్యక్షులు ఎస్.కె అబీదా జ్యోతి రాధా కౌవులూరి నాగమణి మరియమ్మ దిశ ఎం అన్నపూర్ణ యు అనిత సుజాత ఏ శారద వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల**

బోనకల్ .జూన్, 25 (నిజం చెపుతా%శీ%.)రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్సీ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి, రైతు భరోసా పథకం పై వ్యవసాయ మంత్రి అభిప్రాయ సేకరణ చేశారు.లి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతుల నుండి అభిప్రాయ సేకరణను క్రోడీకరించి, రైతు భరోసా పై కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డా. మల్లారెడ్డి ప్రస్తుత వానాకాలం నందు వివిధ దశలలో ఉన్న పంటలకు సంబంధించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, రైతులు బొనకల్ రైతు వేదిక నుండి పాల్గొనగా, జిల్లాలో రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం, కొనిజర్ల మండలం తనికెళ్ళ, కల్లూరు మండలం కొర్లగూడెం, బోనకల్, కూసుమంచి రైతువేదికల నుండి పెద్ద సంఖ్యలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ నుండి, ఏ డి, కొంగర వెంకటేశ్వర్లు, బోనకల్ మండల వ్యవసాయ అధికారిని సర్వశుద్ధి సరిత, మధుర డివిజన్, ఏవో లు ఏఈవోలు పాల్గొన్నారు





## భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి నగదు బహుమతి అందజేత




బోనకల్, జూన్ 25. (నిజం చెపుతాం ) పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమా అరవింద్, చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా పరిషత్ పాఠశాలల 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అతని ప్రతిభను ప్రోత్సహిస్తూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం చందర్ ,ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యార్థికి రూ 5వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమశిక్షణ సంకల్ప బలంతో విద్యార్థులు సులభంగా లక్ష్యాన్ని చేదించవచ్చన్నారు. విద్యార్థికి అభినందనలు తెలిపారు.చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న భాగం సేవ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు ,వారి సేవా నిరతికి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం రాకేష్ కి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులను, సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని కోరారు.

## గ్లోబల్ పీస్ ఫౌండేషన్ బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- గ్లోబల్ పీసు ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలు నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,( నిజం న్యూస్)మంగళవారంమహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ కురవి గేట్ బ్రిడ్జి కింద గ్లోబల్ ప్లీజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలు నాయక్ అన్నదానం చేశారు. గ్లోబల్ పీస్ ఫౌండేషన్ చారిటబు ట్రస్ట్ అధ్యక్షుడు సామజిక వేత్త, భూక్య బాలు నాయక్ మాట్లాడుతూ, మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ కురవి గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నిరుపేదలకు అనాధలకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఆహారం పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు



దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు, వీరి కొరకు ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకుఉచితవిద్యనుఅందించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ వేణు గోపాల్ నాయక్, భూక్యా సురేందర్ నాయక్ , భూక్య సురేష్ , ఎస్కె . భాషీరుద్దీన్, భుక్య స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న పెను ప్రమాదం

**- వరద నుండి మా ఊరిని కాపాడండి అంటున్న రామన్నగూడెం గ్రామస్థులు.**

ఏటూరునాగారం జూన్ 25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో: వానాకాలం వచ్చిందంటే భయంతో వనికిపోతున్న లోతట్టు ప్రాంత గ్రామస్థులు గోదావరి నది కి అనుకోని ఉన్న గ్రామం గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి సైతం వర్షాకాలంలో గోదావరి వరదకు ఏటూరునాగారం నుండి రామన్నగూడెం గ్రామం మొదలుకొని కమలాపురం గ్రామానికి రక్షణ కవచం కరకట్టను పోశారు చేశారు.అయితే జంపన్న వాగు వరదకు ,ఇటు గోదావరి నది వరదకు ఏటూరునాగారం గ్రామం అంచుల నుండి రామన్నగూడెం గ్రామానికి అనుకొని ఉన్న కరకట్ట వరద ఉధృతికి కరకట్ట కోతకు గురై పూర్తిగా కొట్టుకుపోయింది.దీనివలన కట్ట కొద్దీ మేరకే ఉన్నందున ఈ సారి గోదావరి వరద వస్తే తెగిపోతుందన్న భయం లోతట్టు ప్రాంత ప్రజల్లో అతుక్కుపోయింది.ప్రతి సంవత్సరం తాత్కాలిక పనులు బండలు పరచడం,ఇసుక బస్తాలు నింపి ప్రత్యామ్నాయ చేశారు అది కూడా వచ్చే భారీ వరద తాకిడికి కట్టుకుపోయింది, రాష్ట్ర ప్రభుత్వం చూపు మొత్తం ఏటూరునాగారం రామన్నగూడెం వైపే చూసిన సందర్భాలు



మంత్రులు,కలెక్టర్లు వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.స్థానిక మంత్రి కూడా త్వరలో కరకట్ట పనులు మొదలవుతాయని చెప్పడంతో కాస్త ఉపశనం అనిపించినా వార్త వర్షాకాలం మొదలైనప్పటికి కనీస పనులు మొదలు పెట్టకపోయేసరికి జనాలు భయాందోనలకు గురవుతున్నారు.ఇప్పటికైనా మా లాంటి లోతట్టు ప్రాంత గ్రామాల్లో ప్రాణ,పశు ఆస్తి నష్టాలు జరగకుండా ఇలా తాత్కాలికంగా చేసే నాశిరకం పనులనుండీ శాశ్వతంగా రక్షణంగా ఉండే కరకట్ట పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వ ప్రతినిధులను,జిల్లా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## 200 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులలో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జూన్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:200 పడకల ఏరియా ఆసుపత్రి చివరి దశ నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్ మహేందర్ జి. తో కలిసి ప్రేమ్ నగర్ లోని ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చివరి దశ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా ఈ భవనం లో మెడికల్ కళాశాల కు కేటాయించగా 2024 - 2025 విద్య సంవత్సరనికి 50 మంది విద్యార్థులతో మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.అనంతరం మెడికల్ కళాశాల కొరకు కేటాయించిన గ్రౌండ్ స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్య పాల్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## మోటమర్రి గ్రామంలో నీటి సమస్యలకు చెక్

బోనకల్, జూన్ .25 నిజం చెపుతాం గ్రామాలకు నిత్యవసరమైన నీటిని అందించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్పెషల్ అధికారులు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని. పగిలిపోయి, జామ్ అయినా పైపులను, మరమ్మతులు చేసి, అలాగే గ్రామంలో ఉన్న చేతి పంపులను, పంచాయతీ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ప్రత్యేక చొరవతో వాటిని బాగు చేయడం జరిగింది, తక్షణమే అధికారులు స్పందించి, గ్రామపంచాయతీ లో ప్రజలకు నీటిని అందించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, అలాగే మిగిలిన చేతిపంపులను, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని, పంచాయతీ సెక్రెటరీ జోగారావు, స్పెషల్, అధికారి ప్రజలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్స్ పాల్గొన్నారు







## హెూప్ చారిటబుల్ సొసైటీ వారిచే చేతి పంపు ఏర్పాటు

బోనకల్ జూన్ 25. నిజం చెపుతాం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామం దారిలో ఏసుక్రీస్తుసిలువ దగ్గర హెూప్ చారిటబుల్ సొసైటీ వారిచే ఏర్పాటుచేసిన మంచినీళ్ళ చేతి పంపు మంగళవారం సాయంత్రం , బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్, మధుబాబు ప్రారంభించడం జరిగింది, మధుబాబు మాట్లాడుతూ, చేతి పంపు రైతులకు మంచినీళ్లకు ఇబ్బందులు లేకుండా ఇలాంటి స్థలము లో వేయడం చాలా మంచిదని ఈ చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులందరికి మంచినీళ్ల అందే విధంగా చేతి పంపును ఏర్పాటు చేయడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ గ్రామ మాజీ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ. పాస్టర్లు ఎర్నెస్ట్ పాలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుళ్లూరు లక్ష్మీ నరసయ్య .తుళ్లూరు కొండలరావు. పాపినేని వెంకటయ్య పాపినేని అప్పారావు. పాపినేని వెంకట్రావు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు హర్షణీయం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు**

చింతకాని జూన్ 25(నిజం చెపుతాం న్యూస్): ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు లో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అంబటి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకే చోట ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓబీసీ,మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయడం అనేది గొప్ప నిర్ణయం అని, దీని వల్ల అన్ని వర్గాల్లో ఉన్న ప్రతి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యని మరియు వసతిగృహం అందిస్తారని తద్వారా పోటీతత్వం పెరుగుతుందని కుల మత వివక్ష తొలగిపోతుందఅని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ గా తెలంగాణ రాష్ట్రంలో కొడంగల్, మధిర నియోజవర్గాల్లో చింతకాని మండలంలో ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.



## రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)జూన్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రైతు భరోసా, రుణ మాఫీ కు సంబంధించి రైతుల నుండి సూచనల స్వీకరణ.ములుగు రైతు వేదిక నుంచి రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్.రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా విత్తనాల ఎంపిక పై రైతులకు అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ ఛైర్మెన్ డైరెక్టర్ హైదారాబాద్ జి.చెన్నారెడ్డి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా కేంద్రం లోని రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర తో కలిసి పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభం లో రైతుకు విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని స్థానిక వ్యవసాయ అధికారులు రైతు వేదికలలో విత్తనాల ఎంపిక పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రైతుల నుంచి రైతు భరోసా , రుణమాఫీ పై అవగాహన కల్పించాలని రైతుల అభిప్రాయాలు , సలహాలు , సూచనలు స్వీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక రైతుల నుంచి రైతు భరోసా , రుణమాఫీ పై వారి సలహాలను , సూచనలు వ్రాతపూర్వకంగా స్వీకరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏ డి శ్రీపాల్ , వ్యవసాయ అధికారి సంతోష్, వెంకటాపురం వ్యవసాయ అధికారి కల్యాణి , గోవిందరావు పెట్ వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి , ములుగు, వెంకటపూర్ , గోవిందరావుపేట్ మండల ఏ ఈ ఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.**



ఏటూరునాగారం (కన్నాయిగూడెం)జూన్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు.మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండల వైద్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పిరేషనల్ బ్లాక్ కన్నాయిగూడెం మండలానికి సంబంధించి మూడు నెలల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి వారం రివ్యూ సమావేశాలను ఏర్పాటు చేసుకోవాలని ఎల్ఎంపి రిజిస్టర్ ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, గ్రామాలలో మిషన్ భగీరథ సర్వే రేపటి వరకు పూర్తిచేయాలని,అంగన్వాడీ సూపర్ సూపర్వైజర్ లు, సీడీపీవో ల ఆధ్వర్యంలో గ్రామాల్లో పోషక ఆహారం, మాత శిశు సంరక్షణ పై విస్తృత అవగాహన కల్పిస్తూ వారికి పౌష్టిక ఆహారం అందించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వారు సూచించిన గ్రామపంచాయతీ ప్రొఫైల్ ఫార్మాట్ ఖచ్చితమైన సమాచారంతో పూర్తిస్థాయిలో తయారుచేసి నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు.కన్నాయిగూడెం మండలంలోని గంగుగూడెం , గుట్టల గంగారం గ్రామాలలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన వేగంగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తుపాకులగూడెం బ్యారేజ్ వద్ద జరుగుతున్నా సాండ్ బ్యాగ్స్ ఫిల్లింగ్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ప్రోగ్రాం ఆఫీసర్, కన్నాయి గూడెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ అభినవ్, డాక్టర్ ఉషారాణి, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జీరో సర్వీస్ తో కూడిన బదిలీలు చేపట్టాలి



తొర్రూర్ జూన్ 25(నిజం న్యూస్) అధ్యాపకులకు జీరో సర్వీస్ తో కూడిన బదిలీలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ కోరారు. ఈ మేరకు తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ నేతృత్వంలో మంగళవారం హైదరాబాదులోని ఉన్నత విద్యా విభాగం కార్యాలయంలో ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం కు వినతి పత్రం సమర్పించారు. అధ్యాపకుల సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.... మాధ్యమిక విద్యలో విద్యార్థులు రాణించేలా కృషి చేయడంలో అధ్యాపకుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఏళ్లుగా అధ్యాపకులు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నారని, వారికి బదిలీ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు అధ్యాపకులు అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాలకు ప్రయాణించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. బదిలీలు చేపట్టి అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి రవి, అసోసియేట్ ప్రెసిడెంట్ విష్ణు , ప్రతినిధులు రాజు, వినోద్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రైస్ మిల్స్, ఇటుక బట్టీల యాజమాన్యం తో సమావేశం

**- ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కూలీల భద్రత యజమానులదే: పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ**





రామగుండం జూన్ 25,(నిజం చెపుతా%శీ% ) రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్. (ఐజీ) ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని 15 రైస్ మిల్స్, మరియు 40 ఇటుక బట్టిల,15 హొటల్స్ ల అసోసియేషన్ సభ్యులతో బసంత్ నగర్ లోని రాధా కృష్ణ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ .. పొట్టకూటి కోసం వలస కూలీలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే, ఇతర కూలీల భద్రత రైస్ మిల్స్, ఇటుక బట్టి, హొటల్స్ యజమానులదే అన్నారు. ప్రతి రైస్ మిల్లు మరీయు ఇటుక బట్టీల, హొటల్స్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి మరియు వాటిని నిరంతరం పర్యవేక్షిస్తుండాలి. ఇతర రాష్ట్రాల నుండి, ఇతర ప్రాంతాల నుండి కూలీలను తీసుకువచ్చిన్నపుడు వారి వివరాలు నమోదు చేసి రిజిస్టార్ మైంటైన్ చేయాలి సంబంధిత శాఖ తెలపాలి.మగ కూలీలు, ఆడ కూలీలకు వేరువేరుగా నివాస ప్రాంతాలను ఏర్పాటు చేయాలి. కుటుంబ సభ్యులతో ఉండేటువంటి కూలీల కి వేరుగా నివాస ప్రాంతాలు ఏర్పాటు చేయాలి. రైస్ మిల్, హొటల్స్ మరియు ఇటుక బట్టీల, యజమానులు తమ వద్ద పనిచేసేటువంటి కూలీల యొక్క గత చరిత్రను తెలుసుకోవాలి. మరియు చెడు అలవాట్లు ( మద్యం గంజాయి (డ్రగ్స్ )కలిగిన వారి వివరాలు సేకరించి వారిని పనిలో ఉంచుకోకుండా చూడాలి.రైస్ మిల్ మరియు ఇటుక బట్టి, హొటల్ ప్రాంతాల్లో.. సెక్యూరిటీ గార్డ్స్ ఏర్పాటు చేసుకొని రిజిస్టర్లు ఏర్పాటు చేసి ఇన్-అవుట్ అయ్యో వారి వివరాలు పూర్తిగా నమోదు చేయాలి.మిల్స్, బట్టిల లో కూలీల చేత వెట్టిచాకిరి చేయించ వద్దని, కార్మిక చట్టాలు కచ్చితంగా పాటించాలన్నారు. హొటల్, వంట గది మరియు పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలి ఉపయోగించిన నూనె, ఇతర ముడి పదార్థాలను, మరల ఇతర ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించకూడదు.వారికీ కనీస అవసరాలు అనగా త్రాగునీరు, సరైన వసతి, ఆసుపత్రిలను ఏర్పాటు చేయక పోవడం, చిన్న చిన్న గదులలో వారి నివాసలల్తో ఇబ్బందులు పడకుండా కనీస ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ , బసంత్ నగర్ ఎస్సై స్వామి, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మన్, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, రైస్ మిల్ మరియు ఇటుక బట్టీల, హొటల్స్ యజమానులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బయ్యారం జడ్.పి.హెచ్.ఎస్ వెంకట్రాంపురం పాఠశాలకు డిఇఓ సందర్శన



మహబూబాబాద్ బ్యూరో జూన్ 25 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా డిఇఓ పి రామారావు బయ్యారం మండలం ఆకస్మిక తనిఖీలో భాగంగా జడ్పీహెచ్ఎస్ వెంకటరాంపురం పాఠశాలను సందర్శించి ప్రస్తుత విద్య సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు 100% రిజల్ట్స్ రావాలని జిపిఏ 10/10 లు అందరూ విద్యార్థులు సాధించాలని పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టే విధంగా ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. 6 నుంచి 10వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకాల్లో ముందు మాట పేజీ చింపి క్యూఆర్ కోడ్ కనిపించకుండా మరల పుస్తకాన్ని అంటించడం చేయాలి. బయట వైపు వందేమాతరం, జాతీయ గీతం కనిపించేలా, చేశారా లేదా అనే విషయంపై తెలుగు పాఠ్యపుస్తకాలను పరిశీలించడం జరిగింది. సంతృ. పై వ్యక్తం చేయడం. జరిగింది. 8 9 చదివే విద్యార్థులను సబ్జెక్టుకు సంబంధించి పూర్వ విజ్ఞానాన్ని రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులు మొదటి ఈఎం బ్యాచ్ అయినా కూడా ఏమాత్రం ఇబ్బంది పడకుండా జిపిఏ 10/10 మార్కులను అన్ని సబ్జెక్టులలో పొందే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో 100% రిజల్ట్ తో ఉత్తీర్ణులు కావాలని కోరారు. అందుకు తగిన విధంగా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలి. పాఠశాల నమోదు పెంచాలి. ఆబ్సెంట్ విద్యార్థుల వివరాలను మరియు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తగిన శ్రద్ధ తీసుకోవాలని హెచ్ఎం ఉపాధ్యాయులను కోరారు. మార్కుల గ్రేడు వివరాలను విద్యార్థులు ముఖ్యంగా 9, 10 తరగతి వారు పూర్తి స్థాయిగా తెలుసుకునే విధంగా నమోదు చేసుకొని అందుకు తగ్గట్టుగా జిపిఏ గ్రేడింగ్ స్థాయి పెంచుకోవాలని సూచన చేశారు. విద్యార్థులందరూ పాఠశాలకు ఎక్కడ నుంచి ఏ విధంగా వస్తున్నారు. అనే విషయాలను ప్రతి పదో తరగతి విద్యార్థిని అడిగి తెలుసుకుని మంచి ఆరోగ్యంగా 10/10 జిపిఏ మార్కులతో ఉత్తీర్ణత కావాలని కోరారు. హెచ్ఎం ఉపాధ్యాయులకు గుర్తు చేస్తూ తగిన విధంగా కృషి చేయాలని తెలియజేశారు. పాఠశాల మౌలిక వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు

**- పుస్తకాలు ధరలు వేలకు వేలు పెంచుతున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం**

**- ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.**

ధర్మవరం జూన్ 25 (నిజం చెపుతాం) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పుస్తకాలు అమ్మడం నేరం.విద్యాహక్కు చట్ట ప్రకారం పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై ప్రైవేట్ పాఠశాలల దోపిడీకి సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.పట్టణంలో స్కూల్ యాజమాన్యం స్కూల్ పేరిట ఒక అద్దెకు తీసుకుని పుస్తకాలు అమ్ముతోంది. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయగా డిప్యూటీ డిఇఒ కార్యాలయ అధికారి వెళ్లి పుస్తకాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన పుస్తకాలను యాజమాన్యం మళ్లీ అమ్మడంతో తెలుసుకున్న విద్యార్థి సంఘాల సభ్యులు పుస్తకాల అమ్మకాలనుపుస్తకాలు అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు ఏమి సంబంధం లేనట్లు వ్యవహరించారని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాల దోపిడీని, నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. స్కూల్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు తీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించిన పట్టించుకున్న పాపాన విద్యాశాఖ అధికారులు లేరు. ప్రైవేట్ విద్యాసంస్థలు బరువులు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని యూనిసెఫ్‌తో బాటు వివిధ సంస్థల సర్వేలు చెబుతున్నాయి. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది. క్లాస్, ఫెయిర్ వర్క్ కోసం ప్రత్యేకంగా వేరువేరు నోట్ బుక్కులు ప్రతిరోజూ తెప్పిస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోట్‌బుక్కులను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, ర్యాక్‌లను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. కానీ ఏ ఒక్క పాఠశాలలోనూ ఈ ఏర్పాట్లు లేవు.కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కుతున్న విద్యార్థులు వెన్ను, మోకాళ్ల నొప్పులతో సతమతం అవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా ప్రభావం పడుతోంది.పుస్తకాల ధరలు వేళల్లో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పుస్తకాలు ధరలు వేళలు పలుకుతున్నాయి. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు పుస్తకాలకు 6 నుంచి 7000వేల రూపాయలు వసూలు చేస్తున్నారు . ఈ పుస్తకాలకు ఎటువంటి బిల్లులు కూడా ఇవ్వడం లేదు. ఏమని అడిగితే అంతే దీనికి బిల్లలు బిల్లులు ఇవ్వమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఇచ్చే మామూలతో సరిపెట్టుకుంటూ వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు నెత్తిన నోరు పెట్టుకుని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఏ ఒక్క అధికారి కూడా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్యాస్పదంగా ఉందని చెప్పవచ్చు.ధర్మవరంలో 65 ప్రైవేట్ పాఠశాలల్లో ఇదే తంతు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య సంఘం ఒక వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ భర్త ప్రైవేట్ పాఠశాలల సంఘానికి అధ్యక్షులుగా ఉన్నారు . ఆయన యొక్క సహాయ సహకారాలతో ధర్మవరంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం రెచ్చిపోతున్నారు. ఆయన చెప్పిందే వేదం ఆయన చేసేది చట్టం అన్న రీతిగా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయి . ప్రభుత్వం మారినప్పటికి కూడా ఆయన కనీసంలోనే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పనిచేయడం చాలా దారుణంగా ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . గత ప్రభుత్వ ఆయాంలో ఇతను కౌన్సిలర్ భర్త కావడంతో ఏ అధికారి ఏమి చెప్పినా బేకాతరు చేయడం ఆయన యొక్క విధి, ఆయనకు వంత పాడడం విద్యాశాఖ అధికారుల వంతు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కూడా ఆయన కన్ను సన్నల్లోనే ఫీజులు పుస్తకాల ధరలు కూడా పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను నానావస్థలకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోండి. ఇప్పటికైనా ధర్మవరంలో 65 ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలు, ధనాజనే దయంగా పనిచేస్తున్న పాఠశాలలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏ క్లాస్ కి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారనేది కూడా పాఠశాల యాజమాన్యం బోర్డులను ఏర్పాటు చేయాలనికోరుతున్నారు. ఇప్పటికే గత ఐదు సంవత్సరాలుగా సామాన్య పేద బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా చితికి పోవడంతో పిల్లల ఫీజులు కట్టలేక సరైన విద్యను అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ను విద్యాశాఖ అధికారులు గుర్తించాలని కోరుతున్నారు.

## మనస్థాపనికి గుర్రై గడ్డి మందు తాగి బలైన యువకుడు




రామగుండం జూన్ 25, (నిజం చెపుతాం)పెద్దపల్లి జిల్లా:గోదావరిఖని పట్టణంలోని, గాంధీనగర్ కు చెందిన బైరి సరోజన ,భర్త సత్యం ,58 సంవత్సరములు. గౌడ కులానికి చెందిన వారు. ఆమెకు ముగ్గురు కొడుకులు సంతానం కలరు, చిన్న కొడుకు బైరి సతీష్ తండ్రి లేట్ సత్యం వయసు 32 సంవత్సరంలు కులం గౌడ అనునతడు ప్రైవేటు ఉద్యోగం చేయుచు.. ఉండేవాడు. సతీష్ కు 2020 సంవత్సరంలో హారికతో వివాహం కాగా.. వారికి మూడు సంవత్సరాల పాప కలదు. గత రెండు సంవత్సరాల నుండి భార్యాభర్తలకు గొడవలు కాగా, ఎవరికి వారు విడివిడిగా, జీవించుచున్నారు. మరియు సతీష్ మీద భార్య కేసు కూడా పెట్టి%శీ%ది. మరియు సతీష్ కూడా తన యొక్క భార్య తో విడాకులు కావాలని కోర్టులో కేసు ఫైల్ చేశాడు. కానీ గత కొద్ది రోజుల నుండి తన యొక్క భార్య తన వద్దకు వస్తానికూడా.. చెప్పింది. తనకు తెలిపినాడని కానీ మరల వారిద్దరి మధ్య గొడవలు జరగడంతో మనస్థాపన చెంది తేదీ 26-6- 2024 రోజున సతీష్ గడ్డి మందు తాగి ఇంటికి వచ్చి వాంతులు చేసుకోగా.. వెంటనే చికిత్స కోసం ప్రభుత్వ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మెడికేర్ హాస్పిటల్ కరీంనగర్కు తరలించగా ఈ రోజు చానిపోయినాడు. మృతుని తల్లి సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, బి సమ్మయ్య సబ్ ఇన్స్పెక్టర్ , గోదావరి ఖని ,1టౌన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మంగళపల్లి బూడిద శీను సేవలు ఎనలేనివి

**- మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య**




తొర్రూర్ జూన్ 25(నిజం న్యూస్)మంగళపల్లి బూడిద శీను సేవలు ఎన్ని లేనివని మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ వర్కర్ బూడిద శీను అనారోగ్య కారణాలతో మృతి చెందడంపై మున్సిపల్ వైస్ ఛైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి. కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ కరోనాకాలంలో ప్రాణాలకు ఎదుథెడ్డి సేవలు చేసిన బూడిద శీను సేవలు మరువలేనివని అన్నారు. మున్సిపాలిటీ నుండి దహన సంస్కారాల ఖర్చు రూపాయలు పదివేలు ఇవ్వడం జరిగిందన్న. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు భూసాని రాము. కోలుపుల శంకర్. దొంగది రేవతి శంకర్. ధారావత్ సునీత జై సింగ్. పేర్ల యమునా జంపా. బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'కల్కి' సినిమాకి గుడ్ న్యూస్.. ఏపీలో భారీగా టికెట్ రేట్లు పెంపు




రెబల్ స్టార్ ప్రభాస్- నాగ్ అశ్విన్ కాంబోలో వస్తున్న 'కల్కి 2898 %ూణ%' చిత్రం రిలీజ్ దగ్గరపడుతుంది. మరో రెండు రోజుల్లో విడుదల కానున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే రిలీజైన ట్రైలర్‌లకి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి గుడ్ న్యూస్ ఇచ్చింది ఏపీ సర్కార్. ఆంధ్రప్రదేశ్‌లో కల్కి టికెట్ల రేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.టికెట్ రేట్లు పెంపుసింగిల్ స్క్రీన్‌లకి రూ.75, మల్టీప్లెక్స్‌లకి రూ.125 వరకూ టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతులు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. అంతేకాక అదనపు షోలకి కూడా పర్మిషన్ ఇచ్చింది. ప్రతి థియేటర్‌లో 5 షోలు వేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో గత ఐదేళ్లలో ఏ సినిమాకి లేనంతగా అదనపు టికెట్ ధర కల్కికి దక్కింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ మంగళవారం నాడు ఓపెన్ అవుతాయి.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కూడా కల్కి టికెట్ రేట్ల పెంపునకి అనుమతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నెల 27 నుంచి జులై 4 వరకూ ఈ టికెట్ రేట్లు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది రేవంత్ సర్కార్. మొత్తం 8 రోజుల పాటు ఈ టికెట్ ధరలు పెంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది. టికెట్‌పై గరిష్ఠంగా రూ.200 పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75, మల్టీప్లెక్స్‌ల్లో అయితే రూ.100 వరకూ పెంచుకోవచ్చని తెలిపింది.

### రికార్డులు బద్దలే...

టికెట్ రేట్ల పెంపుతో కల్కి సినిమాకి మంచి టైమ్ అనే చెప్పాలి. ఎందుకంటే ఏ మాత్రం సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చినా కల్కి రికార్డులు తిరగరాయడం పక్కా. ఎందుకంటే ఇప్పటికే బుకింగ్స్‌లో కల్కి రికార్డులు క్రియేట్ చేస్తుంది. పైగా బాహుబలి తర్వాత ప్రభాస్‌కి ఆ రేంజ్ బ్లాక్ బస్టర్ కల్కి అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు.అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకునే, దిశా పటానీ, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్, శోభన, మాళవిక నాయర్, అన్నా బెన్ వంటి స్టార్ క్యాస్టింగ్ ఈ చిత్రంలో ఉంది. సంతోష్ నారాయణన్ ఈ సినిమాకి సంగీతం అందించారు. ప్రస్తుతం ఉన్న బజ్ ప్రకారం ఈ సినిమాకి భారీ ఓపెనింగ్స్ పక్కా. మైథాలజీని సైన్స్ ఫిక్షన్‌కి ముడిపెడుతూ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాడు డైరెక్టర్ నాగ్ అశ్విన్. ముఖ్యంగా గ్రాఫిక్స్ ఈ సినిమాలో అదిరిపోతాయని అంటున్నారు.